జెమ్మిని ప్రింటర్స్,
పవర్ పేట - ఏలూరు.

ఒకటి రెండు మాటలు

శ్లో. యదిసంతి గుణాః శ్లాఘ్యాః వికసంత్యేవ తే స్వయమ్,
నహి కస్తూరికామోదః కపథేన నివార్యతే.—

అని యొకానొక మహాకవి చెప్పినట్టులు, మృదుమధురరసార్ద్రములయి, సహజకోమలములును భావనామాత్రసంవేద్యములును నైన కవికుమారుల కవితాకల్ప ప్రసూనములందలి పరిమళలహరులు స్వయముగఁ దమంతతామే సమస్త దిగంతములను సయితము వ్యాపించి, విశ్వవ్యాప్తములును విబుధజనశ్లాఘ్యములును నై విలసిల్లుచుండఁగా, నందలి గుణవిశేషములను సహృదయులసన్నిధి నెఱుకపఱచుటకై నావంటి పరిమితప్రజ్ఞుని పరిచయవాక్యము లంతగా నవసరములు కావని తలంచుచున్నాను. ఏలయందురా ?—మందారప్రసూనములలోని మకరందమాధుర్యమును గ్రోలి సొక్కుటకు మిళిందకుమారునికి ఎవ్వరు పరిచయమును గలిగించిరి ? మలయచందనమందలి శైత్యసౌరభ్యముల కుబ్బి తబ్బిబ్బై వానిని లోకమునందెల్లయెడల నింపదివిరిన దక్షిణానిలాంకూరమున కేసుధీవరుని పరిచయవాక్యములు ఉద్దీపనమును గలిగించినవి ? అట్లే ప్రస్తుతము ప్రకటితములై భావుకలోకము సన్నిధిని అర్పింపఁబోవుచున్న యీ వెంకిపాటలనెడి ప్రేమపూతములగు కవితాకల్ప ప్రసూనముల విషయమునందుగూడ నని మనవి. అయినను ప్రస్తుత మాంధ్రలోకమునందు తక్కిన యన్ని యలవాటులతోఁ బాటు, ఎంతటి తేనెవాకలనూరించు సరసకావ్యమునకైనను ఏవో ఒకటిరెండు మాటలు పీఠికాకృతిని గ్రుచ్చవలసియుండుట యాచారమైపోవుటచేత, నందులకు విధేయులమై ఒకటి రెండు మాటలను యిచ్చుట మనవిచేయ సాహసించితిమేగాని ప్రజ్ఞాపారమ్యమునుబట్టిమాత్రము కాదు.

వెంకిపాటలు ఈ ఇరువదవ శతాబ్దిని మన యీ ఆంధ్రవాఙ్మయకల్పశాఖికను ప్రసవించిన సర్వాంగపరిపూర్ణ పరిణతీవిలసితంబులగు దివ్యప్రసూన రాజములు గాని, పూపబెడంగుల పచరించు పసరుమొగ్గలు కావు. బ్రహ్మానంద సహోదరమనియు, నవాఙ్మానసగోచరమనియును, నిర్వచించు రసస్వరూపమును— పండితులకు సైతము రూపింపశక్యముగాని రసస్వరూపమును—భావనాశక్తిగల ప్రతివారికిని గోచరమగునట్లు మూర్తిభవింపజేసిన అమృతఘుటికలుగాని అన్యములు కావు. దివ్యతాపూర్ణములగు భావనాసీమలందు ప్రయత్న విశేషమున

ప్రోదిసేయఁబడిన ప్రాభవసంపదల చెన్నలరారు పుష్పరాజములు కాని, అంతంతమాత్రపు అరవిరులెన్నటికినిఁ గావు. ఆంధ్రసరస్వతీపాదపీఠికయందు—భక్తిభరితమగు నభినివేశముతో—ప్రేమపూతములగు భావనలతో—సహజము లగు అందములు చందములు—ముద్దుముచ్చటలతోఁ దీర్చికూర్చి సమర్పించిన దివ్యమహిమాసమన్వితములగు కంఠహారముల కూర్పులుగాని, ఏదో పదాడంబరముతో అందతుకులతో నేర్పరుపబడినవిమాత్రము కావు. ఇంతయేల ?—ప్రియపాఠకులు ఈ పూజా కుసుమములలో నేయొకదానిని జిత్తగించినను ఈ నా మాటలు అతిశయోక్తులు ఎంతమాత్రమును కావని యెఱుంగఁగల్గుటయేగాక అనంతములు ననుభవైకవేద్యములు నగు రసరామణీయకతలను, అమంద మకరంద లలితములై దివ్యసౌరభ సురభితములై చిత్ర విచిత్ర వృత్త విలాస భాసురములై యొప్పు కవితావిలాసములను చిత్తగించి ఆనందింపఁ గలుగుదురనుట నిక్కము.

మన ఆంధ్రసారస్వతోద్యానవాటికిలయం దింతవఱకు చాలవఱకును ప్రౌఢ ప్రబంధరీతులతోను జటిలపదబంధములతోను ఘనములగు వృత్తబంధురతలతోను విలసిల్లి రసమహితములై యొప్పు ఉన్నతవృక్షరాజము లెన్నెన్నియో వివిధ రూపములతోఁ బ్రోదిసేయబడిన వనుటయు, అవ్వాని యన్నియును యథాశక్తి సౌరభపూర్ణములగు కుసుమఫలాదికమును ప్రసవించుచునే యున్న వనుటయునుకూడ సత్యేతరముకాదు. కాని [పండితపామరసాధారణముగా] జనసామాన్యము ఆస్వాదించి తనిసి తమంత తాము గానముచేసి ధన్యతం గాంచుట కనువగురీతిని — లాలిత్య సౌకుమార్య సౌందర్య సౌరభ్యములను వెదజల్లు మంజరులుఁగల పూవుఁబోదలంతగా ప్రోదిసేయబడి యుండలేదు. అట్టి లోపమును తీర్చుటకై ఆధునికయుగమునందలి కవితోద్యానపాలకు లగు కవికుమారులు పెక్కురు నడుములుఁగట్టి రాత్రిందివములు పరిశ్రమచేసి ఆపూఁబోదలను దిద్దితీర్చి—అపూర్వములగు నందములలో నలంకరించి—ఏమాత్రముకూడ వన్నెయును వాసియును కొఱవడనీయకుండ విలసిల్లజేసి సార్వజనీనత నొనగూర్చుచున్నారు. వీరి యీ యుద్యమము బుద్ధమును సమృద్ధమునై యలరారఁగల సూచనలు గన్పించుట మిగుల ప్రశంస్యము.

ఈవిధముగాఁ బ్రస్తుతకాలమున మన యాంధ్రసారస్వతోద్యానపు సార్వజనీనశోభాభివృద్ధికై పాటుపడుచున్న తరుణకవికుమారకులలో శ్రీయుతులగు నండూరి వేంకటసుబ్బారావు పంతులు (బి. ఏ.,) గారును నొక్కరు. వీరు తక్కిన కవి ప్రపంచమువలెగాక తమ శుశ్రూషాంజలులను భిన్నమార్గముల

నాంధ్రవాగ్దేవిసన్నిధి నలంకరించుచున్నారు. సుబ్బారావుగారు ఆంధ్రజాతికి సహజములై — శ్రావ్యములై — సొంపునింపగల మృదుమధుర గేయములలో అందునను నేడు వాడుకలో — వ్యవహారములోనున్న — జీవద్భాషలో వెంకి నాయుడుబావల దాంపత్య ప్రీతియును భావోన్నతములును ముగ్ధ ముగ్ధములును అగు ప్రణయ గాథలను గానముసేయుచున్నారు. నిజముగా వెంకి నాయుడుబావ లనే నాయకు లున్నారో, లేక వారు కవి కపోల కల్పితులో చెప్పజాలకున్నను—వెంకి పాటలను వినునప్పుడు మాత్రము, శ్రోతలు—తన్మయతనుజెంది తమతమ భావనావీదులలో—రసమయమూర్తులగు వెంకి నాయుడుబావలను తప్పక గాంచగల్గుదురు. ఒక్క కాంచుట మాత్ర మేనా ?—కాంచి—తా మనుభవించిన ఆ యానందమును—మఱల నా గీతముల తోనే—అనువాదరూపమున వెల్లడింపని సహృదయ శిరోమణి యుండుటయు గూడ గానము. వెంకి పాటల యం దింతటి మహత్త్వము గలుగుటకు తజ్జనకు లగు వేంకటసుబ్బారావు పంతులుగారి రసానుభవవ్యగ్ర మగు హృదయ పరిణామ పేశలతయును, లోకజ్ఞతయును ముఖ్యములగు కారణములని నాకు గల నమ్మకము.

తత్త్వాన్వేషణముఁ జేసినచో మనవాఙ్మయమునందలి గేయవిభాగముకూడ నిదివఱకే చక్కగ దిద్ది తీర్చబడినది. మహాకవిశిరోమణు లనందగిన క్షేత్రయ్య కవి, రామదాసు, వరదరాజు తాడంకివారు, ఏగంటివారు మున్నగు గేయ కవులు—తమత[illegible]ంగా సద్భావారలుగల వాగ్ధారలతో—ప్రేమ-భక్తి-తత్త్వ ముల నమృతంపువాహినుల బ్రవహింపఁజేసి ధన్యతం గాంచియే యున్నారు. అమృతంపు రసవాహినులఁబారించి వారు ప్రోదిచేసిన ప్రణయవల్లికలు నాంధ్ర హృదయసీమల నల్లిబిల్లిగ నల్లుకొని పూచి ఫలించి తత్సౌరభములచే నిప్పటికిని మన కుల్లాసము గల్పించి శాశ్వతత్త్వము నందించుచునే యున్నవి. కాని వారు ప్రోదిసేసిన ప్రణయవల్లికాప్రసూనములు మన వెంకినాయుడుబావల ప్రణయ వల్లికలవలె విశుద్ధ ప్రేమభరితము లైనట్టివి గాక భక్తితత్త్వాద్యన్యాన్యతరజాతు లతో సమ్మిశ్రణమును గాంచినట్టివి. మఱియు వారు సేకరించిన ప్రసూనరాజ ముల సౌరభములు అద్వితీయమగు దార్శనికవిభవముగల యే కొలదిమంది ప్రజ్ఞా నిధులకోగాని తక్కిన సాధారణజనమునకు పూర్ణముగా నాస్వాదింప వీలుపడ నట్టివి. ప్రస్తుతము మన వేంకటసుబ్బారావుగారు సేకరించిన వెంకినాయుడు బావల ప్రణయపూతములగు నీపాటలన్ననో పండితపామర సాధారణముగా— నెల్లవారికిని—యేమాత్రపు భావనాశక్తియున్నను, అందికొనుటకు ఆనందించి

తనిసి తనియింపజేయుటకును వీలైనట్టివి. నిక్కమగు ప్రేమయును, దాంపత్య భావమును, ధర్మపరతయును యెట్టి యాదర్శములను గలిగియుండునో యను విషయమును, ఈ పాటలంత తేటతెల్లముగా-సాధారణ జనమున కంతటికిని తెల్పగల గేయము లివితప్ప మనలో నితరములు లేవనుట సత్యదూరము కాదు.

సుబ్బారావు పంతులుగారు గానముచేసిన యీ పాటలలో భావము కంటెను ముందుగ భావమును, భావకింటెను మున్ముందుగ భావమును, సహ మహామికతో బయ్వాలెత్తుచుండును. ఏయొక్క స్థలమున నైనను వీని గమనము నందు యేమాత్రమైనను కుంటుపడినదేమోయని యెంతగ వెదకినను మచ్చునకైనను నాకు అట్టిది యిందు కానవచ్చుటలేదు. వీరు యీగేయములందు కూర్చిన పదములుగాని, పదార్థములుగాని కొందఱు కొందఱు కవితలలోవలె ప్రయత్న విశేషమున నేర్చి తెచ్చి కూర్చిన వెంతమాత్రమునుగాక ప్రతినిత్యమును మన కన్నులయెదుట-క్షణక్షణమును గోచరించుచున్నవే యగుట యున్నదగిన ప్రధానమగు విశేషము. ఇట్లయ్యును, వాని నీ కవికుమారుడు గేయరూపమున గూర్చి సహృదయలోకము సన్నిధిని ప్రదర్శించినప్పుడు మాత్రము-యెట్టివారికైనను "ఔరౌరా"—యని యనిపించునంతటి మహోజ్జ్వలత వీనియందు విలసిల్లి—తత్ప్రభావమున శ్రోతల హృదయసీమలు ఒక్కమాటుగా మిరుమిట్లు గొనుటయును కలుగుచున్నది. భావసాధనులగు ఘనుల కవితలయం దింతటి శక్తిసామర్థ్యము లున్నవి గనుకనే మనపూర్వికులు—

> శ్లో. తఏవ పదవిన్యాసాః తా ఏ వార్థవిభూతయః,
> తథాపి నవ్యం భవతి కావ్యం గ్రథనకౌశలాత్ —

అని కవిసృష్టిని ఆనంద సంసూచకములగు శిరఃకంపనములతో గారవించియున్నారు. ఇట్టి ప్రశంస్యతమములగు శక్తిసామర్థ్యముల నలవరచుకొనిన కవికుమారుడు—మన యాంధ్ర వాఙ్మయమునకు బొడసూపుటయును—నందుననుమనమున్న నీ యిర్వదవ శతాబ్దిని—మన కన్నులయెదుట-మన కవితామతల్లిని—యీ విధములగు దివ్యప్రసూనముల నర్చించి మనల నానందసాగరమున నోలలాడించుటయును చూడగల్గిన ననుబోటుల జీవితములు ధన్యములును, ధన్యతమములును-అని యనుటలో నావంతయును సందియము లేదు.

మొత్తముమీద నింతవఱకు నీకవి గానముచేసిన యీ ప్రణయపూతములగు గేయములు ముప్పదియైదు వఱకును గలవు. క్రమవికాసమును భావ

పరిణతియునుగల ఈ కవితా ప్రసూన గుచ్ఛములో * 8-26-31 సంఖ్యగల పాటలు—[అనఁగా మాయదారితమ్ముఁడు, సాటేలా, పడవ—అను శీర్షికలుగల పాటలు] కేవలమును వెంకియొక్క—ప్రణయగాథలకు మాత్రమే సంబంధించినవి కావు. కాని అంతయోయింతయో వెంకిప్రస్తావనకు అందును చోటు లేక పోలేదు. కనుకనే కాబోలు కవిగారు వానినికూడ నిందు పొందుపరచి యుందురు. కాని మన మామూఁడుపాటలను పరిగణనమునం దుపేక్షించితిమేని [ఉపేక్షించుటకు మఱొక బలవత్తరమైన కారణముకూడ కలదు. దానిని ముందు నిరూపింతును.] ఈ పాటలకు మనము గుచ్ఛమన్న పేరును వాడుట కెట్టి యభ్యంతరమును లేదు. శ్రీ సుబ్బారావు పంతులుగారి రచన లగు నీ గేయములలో నేయొకదానిని పరీక్షించినను మూఁడు నాల్గు చరణములకన్న నా కృతియందు గ్రంథబాహుళ్యము ఎక్కువగా గోచరింపదు. కాని వానియందే దానియందలి భావసంపదను వివరింపవలసివచ్చినను సంపూర్తిగా వివరించుటకు నలువది పేజీలకుఁ దక్కువగ పట్టనేపట్టను. ఇది భావుకులెఱింగిన యంశమే కదా ?

సాధారణముగా నుపోద్ఘాత రచయిత లగువారికి—ప్రస్తుత మగుచున్న యంశమును సాకల్యముగ చర్చించి గుణదోషవిచారణ సేయవలసియుండుట మిగుల ముఖ్యమని నే నెఱుంగకపోలేదు. కాని అల్పావకాశముగల ఈ ప్రదేశమున నద్దానిని నిర్వహించుట దుశ్శక్యము. కావున మఱొకమాఱు దీర్ఘముగా విమర్శింపఁ దలంపుగల నే నీవిషయము నింతతో ముగించుచు· భావనాథనుడగు నీ కవికుమారుని ప్రయత్నములు సఫలము లగునట్లును ఇట్టి వీరికి ఆయురారోగ్యైశ్వర్యాదివిభవముల నొసంగి, ఇతోధికముగ నాంధ్రవాగ్దేవికి సేవాంజలుల నర్పింపజేయునట్లును అనుగ్రహించుటకై ఆ పరాత్పరుని వేలకొలది ప్రణామములచేత నిరంతరము నర్థించుచున్నాను.

చెన్నపురి క్రోధన భాద్రపద శుద్ధ సప్తమి ; బుధవారము.	పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి

---

* ఆర్యసంప్రదాయము చొప్పున 32 మణులుగల హారము గుత్స మనబడును. గుత్సమనుమాటయే గుచ్ఛమన్న పేరుతో వ్యవహారమున నున్నదని నాతలంపు. కావుననే, నేను నిచ్చట హారభేదమును తెలుపు సందర్భమున గుత్స శబ్దమునకు పర్యాయముగా గుచ్ఛమను పదమును వాడితిని. [పం. ఆ. శా.]

పీఠిక

ఈపాటలు నేను మద్రాసులో క్రైస్తవ కళాశాలలో పట్టపరీక్షకు చదువుకొనే దినాలలో (1917–1918) వ్రాయ మొదలెట్టినాను. అప్పుడు నా అదృష్టంవల్ల మ-రా-శ్రీ అధికార్ల సూర్యనారాయణ రావుగారి స్నేహభాగ్యం లభించటం, ఆయనతోకలిసి వాసంచేయటం కలిగింది. నన్నంతకు మునుపే సారస్వతవిషయాల్లో అంతో యింతో తరిఫీదు చేయుచున్న మా బసవరాజు అప్పారావుకూడా అక్కడే వుండేవాడు. వారితో ముచ్చట్లకు మ-రా-శ్రీ పాటిబండ అప్పారావుగారును వచ్చుట మామూలు.

వారందరు ఎవరెవరి రచనలగురించి వారు సొంపుగా మాట్లాడుకొంటుంటే నేనొకప్రక్క కూర్చుని విస్తుపోయి వినటం రివాజు.

ఒకనాడు కాలేజీనుండి ట్రాంబండిలో వస్తుండగా, గొంతులో సన్నని రాగం బయలుదేరింది. దానిని నాలో నేను పాడుకోవాలని సాహిత్యం జ్ఞాపకంచేసుకోపోయాను. ఎప్పుడోవిన్న పదంలాగున "గుండెగొంతుకలోన కొట్లాడుతాది" అన్న పల్లవి వచ్చింది. అదే మననం చేసుకోగా చేసుకోగా యిల్లు చేరేసరికి నేను వ్రాసిన మొదటిపాట తేలింది.

మా "జానకీ" పతికిన్నీ, అప్పారావుకున్నూ ఆ పాట గద్గదికతో వినిపించాను. "సెబాన్ వ్రాయ"మన్నాడు జానకీపతి; "నీవు నిత్యం వాడేభాష కాదిది, యీ భాషసాయమున సత్యాన్వేషణం చేయలే"వన్నాడు మా బసవ రాజు అప్పారావు.

ఏ సమయమున వెన్ను చరిచాడో, సూర్యనారాయణ ! అప్పటినుండియు "యెంకి"ని కవితారీతిని స్మరించుట నిముసమైన మానలేదు. ఆతడును అంత కంతకు దన అభిప్రాయమును బలపరుచుకొన్నాడు. మా అప్పారావు రానురాను తన అభిప్రాయం మార్చుకొని యిటీవల అతడును వల్లె అనుచున్నాడు.

పాటలు అప్రయత్నంగా వచ్చేటట్లు ప్రసాదించిన యెంకికి కృతజ్ఞుడనా ? ప్రోత్సాహముచేసి వీపుదట్టిన అధికార్లవారికా ? కవిత్వ కళారహస్యాలు తెలియజెప్పిన మా బసవరాజు అప్పారాయనికా ? ఋవ్వరకును.

ఇంకను సహృదయు లెందరో చాలకాలంనుంచీ నన్ను హెచ్చరిస్తున్నారు. అందులో "యెంకి" పాటలు పదిమందికీ వినిపించినవారు దేశోద్ధారక శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు. ఆంధ్రపత్రికలోనేమి, భారతిలోనేమి ఆ పాటలకు తగిన తావొసంగి, యీ పుస్తకం అచ్చులో యెంతో అభిమానంచూపి, రెండు మాసములు యీ పుస్తకమును తమ మూడు పత్రికలలోనూ ఉచితముగా అడ్వర్టైజ్ చేయునట్లు అర్డరు దయచేసినారు. వారికెంతో కృతజ్ఞుడను.

'సాహితి' మా పత్రికే. అనసూయ, జనరంజని, జ్యోతి, సుజనరంజనీ పత్రికాధిపతులును నాకెంతో గౌరవమొసంగినారు. శారదయు అట్లే. వారూ తెలుగుతల్లియొక్క నిజస్వరూపం చూడాలెనని ఉవ్విళ్లూరుచున్నవారే; తెలుగుపస, తెలుగునుడి, తెలుగునాదం, తెలుగురుచీ తెలిసికొని మనజాతి సాంప్రదాయాలలోగల సొగసు, జీవమూ, పదిమందికిన్నీ మనసుకెక్కించాలెనని కంకణము కట్టుకుని కృషిచేస్తున్నవారే. వారందరికీ నా నమస్కృతులు.

ప్రభువులలో మా ప్రభువులును, కవులూ, రసికులూఅయిన శ్రీశ్రీశ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దురుగారు యీ పాటలు విని ఆనందించేవారు. ఆ మహారాజు నాకెన్నో విధాల మేలుచేసినారు. వారివంశ మాచంద్రార్కమూ నిలుచుగాత యని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను. పాటలలో సగం పైగా నూజవీటిలో శ్రీవారి సన్నిధినే వ్రాశాను.

మా అభినవాంధ్రకవిమిత్రమండలి వారందరు నా ప్రాణమిత్రులు. మా ప్రెసిడెంటుగారగు శ్రీయుత కోలవెన్ను రామకోటేశ్వరరావుగారి ద్వారా వారి దయకు బదులు నా వందనము లర్పిస్తున్నాను.

ఇందులో చిత్రపటములు మా అడవి బాపిరాజుగారు వ్రాసినవి. ఆయన చిత్రములలోని మహోన్నత భావాలకు నా యెంకి పాటలే కారణమైతే, ధన్యుడను, ధన్యుడను !

మద్రాసు ఆంధ్రపండిత మండలివారు నన్ను ప్రత్యేకం ఆహ్వానించి గౌరవించారు. అప్పటినుంచీ పండితులంటే భయంపోయి భక్తే మిగిలింది. వారికి నా నమస్సులు.

కావ్యవ్యాకరణతీర్థులు బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిల వారికి మా యెంకి పేరుచెపితేనే యెంతో అపేక్ష; పాటలంటే ప్రాణమే. పండితులయిన్నీ "యేమో, చదువురానివారి పాట"లని తోసెయ్యరు. యెంకిపై పదిమంది హృదయాల్లో భక్తి కలిగించింది. వారున్నూ, బ్రహ్మశ్రీ పామ్క-లూరి లక్ష్మీనారాయణగారున్నూ. వారిరువురికీ నా నమస్కారాలు.

తెలుగుదేశంలో పేరొందిన మేటిగాయకులు మ. రా. శ్రీ విద్వాన్ పారుపల్లి రామకృష్ణయ్యగారు యెంతో శ్రమపడి, శ్రద్ధతో యీ పాటలకు స్వరం వేశారు. వారికి నా నమస్కారాలు. అదే నేను పాడేవిధము.

తర్క-వ్యాకరణ శాస్త్రవేత్తలగు బ్రహ్మశ్రీ గంటి సూర్యనారాయణశాస్త్రిలుగారు తమకుతామై కోరి, యీ పాటలు చక్కగా అచ్చువేయించినందుకు వారికి చదువరులతోబాటు నేనును కృతజ్ఞుడను.

ఈ కృతి నర్పించినది నా పెత్తల్లి కుమారునకు. నా తండ్రి నాకు నాలుగైదేండ్లున్నప్పుడు కాలంచేస్తే, అప్పటినుండి యిప్పటివరకు మా కందరకు అతడే పట్టుకొమ్మ. "చంద్రున కొక్కనూలిపోగ"న్నట్లు అతని కీ కృతి సమర్పిస్తున్నాను.

మద్రాసు,
29—8—25.

నండూరి వెంకటసుబ్బారావు.

కొత్త పాటలకు పీఠిక

ఎంకి పాటల ప్రథమ ముద్రణ మయిన్నీ ఆ ప్రతులు నిండుకొనిన్నీ ాడా చాల కాలం గడిచింది. ఈ కొత్త పాటలతోపాటు ఎంకి పాటల నర్ముద్రణమున్నూ చేయదలచి యెప్పటి కప్పుడేవో ఆటంకములమూలాన లశ్యం జరిగింది.

నేను 1926 లో న్యాయవాది వృత్తిలో చేరేటప్పుడే మిత్రులు aw కున్నూ కవిత్వానికిన్నీ సగమెరుకసుమీ అన్నారు. ఎంకిని నిత్యం ్రిస్తున్నా 1948 వరకు వీనిలో సగం పాటలైనా వ్రాయలేకపోయినాను. 948 లో శ్రీ మంచాళ జగన్నాథరావు (All India Radio, Patna) ారి స్నేహము లభించినది. వారు నాటినుండి సంవత్సరమున కొకతూరిరైన ంటు విచ్చేసి మా యింట విడిసి, వారి వీణా గాత్రములు మేళవించి, నోహర గానమొనర్చి మాటుమణగిన నాలోని పాటను మేలుకొలుపసాగిరి. ారి స్నేహభాగ్య మబ్బిన పిమ్మటనే యీ పాటలలో సగంపైగా వ్రాయ ిగితిని. వారి కెంతో కృతజ్ఞుడను.

వారే యెంతో శ్రమకోర్చి యీ కొత్తపాటలలో 40 కి సరియైన Notations) గురుతులతో స్వరాలు వ్రాసిరి. కాని అనివార్యములగు ారణములవల్ల వానినిగాని వెనుకటి పాటలకు కీ॥ శే॥ విద్వాన్ పారుపల్లి ామకృష్ణయ్యగారు వ్రాసిన స్వరాలుగాని యీ తఫా ముద్రింపలేకున్నాను.

మిత్రులీ పాటలు 'ఛీ' ననియో 'కా' దనియో వీనిని ఆంధ్రలోకం ుక్క నదరులో వుంచినారు. కీ॥ శే॥ శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు గుణములేనిదే వారు దూషింపరే యని వానిని (ఎంకిపాటలను) చదివితి" న్నారు. కావున 'కా' దన్నవారును నా పాటలు నేటివరకైన నిలుచుటకే ోడైనారు. వారికే ముందుగా నే నొనర్చు ప్రణామములు.

నా పాటలలో నొక చిన్న పాటకు శ్రీ భమిడిపాటి రామసోమయాజులు ారు (Now Advocate Chodavaram Vizag Dt.) ఏ నాడు

'భారతి'లో బొమ్మలు వేసినారో నాటినుండి వీనిపై వాదోపవాదములు పెరిగి జరిగినప్రచార మపారం.

కీ॥ శే॥ కళాప్రపూర్ణ వేదము వెంకటరాయశాస్త్రులువారు (Nuzvid Conference, May '25) సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు (Reddy Conference, December '25) శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులువారు (Andhra Panditha Mandali, Madras April, 25) శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రులువారు (Introduction, Yenki Songs, 1st Edition) రావుసాహెబు శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు (1925 మద్రాసు) నా పాటలయెడ చూపిన ఆదరణకూడ ఆ ప్రచారానికి దోహద మిడినది.

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ఏప్రియల్ 1925 లో వీనిని ప్రప్రథమున పండితసభ కెక్కించియు, Prof. D. Appala Narasimham M.A.L.T గారు 1926 లోనూ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు (Now Chief Minister Hyderabad) 1928 లోనూ వీనిని 'భారతి' లో సమర్థించియు శ్రీ ఎం. చలపతిరావు, ఎం.ఎ గారును (Now Editor National Herald, Lucknow) మిత్రులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారును (Editor, Triveni) త్రివేణిలో వీనిని సానుభూతితో విమర్శించియు, మహా పండితులు కవులు నగు శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు తమ 'ఆంధ్ర ధ్వన్యాలోకం'లో యీ పాటలలో నొక పాటను ఉదాహరణగానొనియు, ఆచార్య శ్రీ కురుగంటి సీతారామభట్టారకులు తమ 'నవ్యసాహిత్య వీధు'లలో 'ఎంకి'కి కూడ తావొసగియు, మా బెల్లంకొండ రాఘవరావుగారు ఒక్కొక్క పాటనే నిండు ప్రేమతో విమర్శించుచు పెక్కు వ్యాసములు వ్రాసియు, నా గురుతుల్యులు శ్రీ ప్రొఫెసర్ విస్సా అప్పారావుగారు (31-5-53) యెంకిపాటలకును గేయ ప్రపంచంలో ఒక స్థానమిడియు, 'బుచ్చిబాబు,' మిత్రుడు రుక్మిణీనాథుడు, శ్రీమతి రజనీగార్లు వీనిచుట్టును నాటిక లల్లియు, కీ॥ శే॥ అడవి బాపిరాజువంటి చిత్రకారులు వీనిని చిత్రించియు, సంగీతకళానిధి ప్రొ॥ ద్వారం వెంకటస్వామి నాయుడుగారివంటి మహావిద్వాంసులు వీని

నాదించియు, శ్రీ యమ్. చలపతిరావుగారివంటి ఆంగ్లభాషాపండితులు వీని నాంగ్లమున ననువదించియు, శ్రీ నటరాజ రామకృష్ణగారివంటి నాట్యాభినయ వేత్తలు వీని నభినయింపించియు, కవిసామ్రాట్టు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు తమ సుప్రసిద్ధ నవలలో వీని దయతో పేర్కొనియు, సోదరుడు కృష్ణశాస్త్రి వీనిని గురించి పలుతావుల నభిమానముతో పలికియు, వీనిని పెక్కుసభలలో పాడియు, రసికులు శ్రీ గుడిపాటి వెంకటచలంగారు వీనిని నిండుమనసుతో 'Muse' చేసియు, శ్రీ 'శ్రీశ్రీ' గారు 'స్వతంత్ర' లో వీనిలోని వెలుగులు చూపియు, మా సాహితీ సమితి సభాపతి శ్రీ శివశంకర స్వామిజీ వీనికి దీర్ఘాయువగున ట్లాశీర్వదించియు, 'ఎంకి' పాటలనుండి నా దృష్టి మరలకుండ చేసిరి. ఈ 'కొత్తపాటలు' వ్రాయుటకు వారందరి అంతః కరణ నాకు సాయమిడియుండును. ఈ నా ముసలిదశలో నా పాటల మననం ఒకయెత్తు, వారల ప్రేమవాక్కుల మననం ఒకయెత్తుగా కాలం గడుపు చున్నాను. అదే నా కృతజ్ఞత !

ఆల్ యిండియా రేడియో మద్రాసు, విజయవాడ, హైదరాబాదు నిలయములవారు నా పాటలు నాకే చిత్రచిత్రగతుల నిత్యం వినిపిస్తున్నారు.

ఈ కొత్త పాటలు భావలోనూ నిర్మాణంలోనూ పూర్వపు పాటల పంథా నుండి వోయిదొలగినవన్నారు. అందుకు సోదరుడు కృష్ణశాస్త్రి 8-5-58 న మద్రాసు కల్చరల్ క్లబ్ లోనూ, కృష్ణాపత్రికా సంపాదకులు గడచిన రావు సాహెబ్ గిడుగు రామమూర్తిగారి వర్ధంతి సంచికలోనూ సమాధాన మిడిరి. మార్పుగుణమున కాయెనా దోషమున కాయెనా అను విషయము సహృదయ లోకమే నిర్ణయించాలి. ఏ యెడను మార్పు సహజం.

ఈ కొత్త పాటల అంకితం నా 'రవల వెలుగుల' పాటలో తలతడుము కొని తబ్బిబ్బులైన అద్భుతమూర్తికి. ఆ మూర్తికి నా కవిత్వ జీవితాదర్శముల యెడ నీరసభావముతప్ప మరోభావమునకు తావులేదని యెరింగియు నా భక్తి చేయ వేరు పూజాద్రవ్యములేమి వీనినే అర్పించుచున్నాను.

ఏలూరు
3-8-'58

నండూరి వెంకటసుబ్బారావు
గ్రంథకర్త

నా

పెత్తల్లి కుమారుడు

శ్రీ భావరాజు

వెంకటసుబ్బారావు గారికి

"రాష్ట్రములఁ బాలన మొనర్చు రాజుకాఁడు ;
రాజె యాతఁడు నిజమనో రాష్ట్రమునకు."

ముద్దుల నా యెంకి

గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ
కూకుండ నీదురా కూసింతసేపు !

. . . .

నాకాసి సూస్తాది నవ్వు నవ్విస్తాది,
యెల్లి మాటాడిస్తె యిసిరికొడతాదీ !
గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ॥

. . . .

కన్ను గిలికిస్తాది నన్ను బులిపిస్తాది,
దగ్గరస కూకుంటె అగ్గి సూస్తాదీ !
గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ॥

. . . .

యీడుండమంటాది యిలుదూరిపోతాది,
యిసిగించి యిసిగించి వుసురోసుకుందీ !
గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ॥

. . . .

మందో మాకో యెట్టి మరిగించినాదీ,
పల్లకుందామంటె పాణ మాగదురా !
గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ॥

. . . .

వానలచ్చిమి

జాము రేతిరి యేళ   జడుపు గిడుపూ మాని
సెట్టు పుట్టా దాటి   సేనులో నేనుంటె
మెల్లంగ వస్తాది నాయెంకి!
సల్లంగ వస్తాది నాయెంకి!

పచ్చన్ని సేలోకి   పండు యెన్నెల్లోన
నీలి సీరాగట్టి   నీటు గొస్తావుంటె
వొయ్యార మొలికించు నాయెంకి!
వానలచ్చి మనిపించు నాయెంకి!

యెంకి వస్తాదాని   యెదురుగా నేబోయి
గట్టుమీదా దాని కంటి కాపడగానె
కాలు కదపాలేదు నాయెంకి!
కరిగి నీ రౌతాది నాయెంకి!

మాటలన్నీ సెప్పి   మంచెకిందా కెల్లి
గోనెపట్టా యేసి   గొంగడీ పై నేసి
కూలాసగుంటాది నాయెంకి!
కులుకు సూపెడతాది నాయెంకి!

యేతా మెత్తేకాడ   యెదురుగా కూకుండి—
మల్లీ యెప్పట్లాగె   తెల్లారబోతుంటె—
సెందురుణ్ణీ తిట్టు నాయెంకి!
సూరియుణ్ణీ తిట్టు నాయెంకి!

యెంకిముచ్చట్లు

యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు
యేటి సెప్పేది నా యెంకి ముచ్చట్లు ?

నొడ్డి తోవ కళ్ళై తొంగి సూడంగాని
'తోటకాడే వుండు తొరగొస్త' నంటాని !

యెన్నాని సెప్పేది.........

యెంకి రాలేదాని యేటో సూత్తావుంటె
యెనకాలగా వచ్చి 'యెవురు నో' రంటాది !

యెన్నాని సెప్పేది.........

'సిట్టీ సేబా' సాని నిట్టూర మేత్తుంటె
మాటా యినబడనట్టు మరి యేటో సెపుతాది!

యెన్నాని సెప్పేది.........

'కోడి గూసేసరికి కొంపకెల్లాలి, నీ
కోసరమె సెపుతాను కోప మొ' ద్దంటాది !

యెన్నాని సెప్పేది.........

'యెంతసే పున్నాను యిడిసి పెట్టాలేవు
తగువోళ్లలో మనకి తలవొంపు' లంటాది !

యెన్నాని సెప్పేది.........

యెన కెనక సూత్తానె యెల్లుతావుంటాది,
యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు
యేటి సెప్పేది నా యెంకి ముచ్చట్లు ?

యెంకితో తిరపతి

యెంకీ, నాతోటీ రాయే!
మన
యెంకటేశరుణ్ణి యెల్లి సూసొద్దాము!

ఆవుల్ని దూడల్ని
అత్తోరి కాడుంచి,
మూటా ముల్లీ గట్టి,
ముసిలోళ్ళతో సెప్పి,
యెంకీ, నాతోటీ రాయే.....

ఆ సామి మీా దేటా
వూసూ లాడుకొంట,
కొండ మెట్లన్నీ నీ
కొంగట్టు కెక్కాలి,
యెంకీ, నాతోటీ రాయే.....

'రేతిరి పగటేల
రెప్పెయ్య కెంకీని
సల్లంగ సూడ' మని
సామీతో జెప్పాలి,
యెంకీ, నాతోటీ రాయే.....

సత్తెకాలపు సాయెంకి

" నీ తోటె వుంటాను నాయుడు బావా!
నీ మాటె యింటాను నాయుడు బావా!"

" సరుకు లేమి కావాలె సంతన పిల్లా ? "

" నువ్వు
మరమమిడిసి మనసియ్యి నాయుడు బావా! "

" సక్కదనము కేమిత్తు సంతనపిల్లా ? "

" నువ్వు
సల్లగుండు పద్దాక నాయుడు బావా! "

" యేడనే నీ కాపురమో యెల్తురు పిల్లా ? "

" నీ
నీడలోనే మేడ కడతా నాయుడు బావా! "

" నీతోటె వుంటాను నాయుడు బావా!
నీ మాటె యింటాను నాయుడు బావా! "

దూరాన నాయెంకి

యాడుంటివే, యెంకి, యాడుంటివే ?

పూత్తోరి పందిట్లో
సీతాయి యెల్తుంటె

నీ తళుకు గేపకాన
నా తల తిరిగిందోలె !

యాడుంటివే, యెంకి, యాడుంటివే ?

మామిడి తోట కెల్లి
మంచి పండోటి గోసి,

యేటోగాని, నోట్లేస్తె
యిసమై పోయిందోలె !

యాడుంటివే, యెంకి, యాడుంటివే ?

పొత్తేళ జొన్న సేలో
సిత్తరమై పోతాది,

గుమ్మైన వోసనొస్తే
గుండెగిరిపోయె నోలె !

యాడుంటివే, యెంకి, యాడుంటివే ?

యేటిదరి నాయెంకి

'యీ రేతి రొక్కతెప్పు యే మొచ్చినావే?'
'ఆడు నే నిక్కడే ఆడినామమ్మా!'

'యేటి నురగల కేసి యేటి సూశేవే?'
'మా వోడి మన సట్టి మరుగుతాదమ్మా!'

'సెంద్రవొంకలో యేమి సిత్ర మున్నాదే?'
'వొంక పోగానె మావో డొస్తడమ్మా!'

"ఆడు నే నిక్కడే ఆడినా మమ్మా!
మావోడి మనసట్టి మరుగుతాదమ్మా!
వొంక పోగానె ఆడొస్త డమ్మా!"

రావొద్దె!

రావొద్దె నాపక్క రావొద్దె యెంకీ!
ఆ పొద్దె మనపొత్తు లయిపోయెనెంకీ!

నీ మీద పాణాలు నిలుపు కొంటా వొచ్చి,
అద్ద రేతిర్లోనె అడివంత తిరిగానె!!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ!
ఆ పొద్దె మనపొత్తు లయిపోయెనెంకీ!

గట్టెక్కి సూశాను! పుట్టెక్కి సూశానె!
కల్ల కపటము లేని పిల్ల వను కున్నానె!!!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ!
ఆ పొద్దె మనపొత్తు లయిపోయెనెంకీ!

యేడ నువ్వుండావొ యేళ్ళన్ని యాదానె!!!!
యేటి సేస్తుండావొ యాళ్ళరు ణ్ణడిగానె!!!!!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ!
ఆ పొద్దె మనపొత్తు లయిపోయెనెంకీ!

మాయదారి తమ్ముడు

(కృష్ణుడు)

నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంక టేశ్వరుడా!

ఇంతోళ్ల మప్పాడు యీడ నిలుసుంటేని
నన్ను తరిమేసి మావోణ్ణి దాశావంట!

నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంక టేశ్వరుడా!

'యీ సరికి మరిదీని నేసూడలే' దాని,
యెంకి కూడా నిన్ను యేడుకోవొచ్చింది!

నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంక టేశ్వరుడా!

'పిల్లోణ్ణి వోపాలి టేగి తెమ్మన'మాని
మాయమ్మ రేతీరి మరిమారి సెప్పింది!

నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంక టేశ్వరుడా!

మావోళ్లు సూశాక మల్లీ నీ కిస్తాను!
నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంక టేశ్వరుడా!

నాయెంకి

నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు,
మొన్న తిరిగొస్త నన్నాడే!
నీలు తేబోతుంటె, నీతోడె—వోలమ్మి!
నా యెంటె యెవురోను నడిసినట్టుంటాదె!
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు......

అద్దములొ సూత్తుంటె అదియేటొ సిగ్గమ్మి!
నా యెనక యెవురోను నవ్వినట్టుంటాదె!
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు......

సల్లన్ని యెన్నెల్లొ సాపేసి కూకుంటె—
ఒట్టమ్మి—వొల్లంత ఉలికులికి పడతాదె!
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు......

నీకైతె నవోడె, నా రాతెట్ట గుంటాదొ!
కళ్లల్లొ సత్తెముగ కట్టినట్టుంటాడె!!!
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు,
మొన్న తిరిగొస్త నన్నాడే!!!

నమిలి మింగిన సాయెంకి

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

మెళ్లో పూసలపేరు,
తల్లో పూవులసేరు,
కళ్లెత్తితే సాలు
కనకాబిసేకాలు!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

సెక్కిట సిన్నిమచ్చ,
సెపితే సాలదులచ్చ!
వొక్కనవ్వే యేలు
వొజ్జిర వొయిడూరాలు!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

పదమూ పాడిందంటె
పాపాలు పోవాల!
కతలూ సెప్పిందంటె
కలకాల ముండాల!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

తోటంతా సీకట్లై!
దొడ్డి సీకటిమయిమె!
కూటికెళితే గుండె
గుబగుబమంటా బయిమె!

యెంకి వోంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వోంకింక రాదోయి రాదోయి!

రాసోరింటికైన
రంగు తెచ్చే పిల్ల!
నా సొమ్ము—నా గుండె
సమిలి మింగిన పిల్ల!

యెంకి వోంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వోంకింక రాదోయి రాదోయి!

కటిగ్గుండెల నాయెంకి

నీవెల్లిపోయినావంటే,
పచ్చినై,
నేనేటా కొట్లాడుతుంటే;
యిరుగమ్మలక్కలతో నీవా
నా యెంకి,
యెకసక్కె మాడుతున్నావా!

నిన్ను రచ్చించ మంటా నే
పద్దాక,
యెన్నో దణ్ణాలు పెట్టేనే!
వొన్నెసీరలు గట్టి నీవా,
నా యెంకి,
వోసుగా తిరుగుతున్నావా!

పొద్దత్తమానాలు కాదే
నీవూసె,
వొద్దన్ననూ మరుపురాదే!
అమ్మలక్కలతోటి నీవా,
నా యెంకి,
సెమ్మసె క్కాడుతున్నావా!

రేత్రిల్లో మసతోటకాడా,
వొకళ్ళన్నీ,
నా తిప్ప లీశ్వరుడు లేడా!
సీకు సింతాలేక నీవా,
నా యెంకి,
పోకల్లె పోందుకున్నావా!

*

తోటపూసు

తోటపూసంటే సికాకూ,
యెంకి
తోటి యెల్లే దాని సోకూ!

బంతీ సేమంతంట్లు
పరువంతా మాసింది;
మల్లెంటు మెల్లంగ
మారుమొగమేసింది!
తోటపూసంటే సికాకూ,
యెంకి.......

తూర్పేపు మల్లేటి,
దుబ్బు దుట్రా యేటి;
అంటు మామిళ్లేటి,
ఆవారస పల్లేటి!
తోట పూసంటే సికాకూ,
యెంకి.......

గొడ్డూగోదా బెంగ
గొని సిక్కిపోనాయి ;
గడ్డిమేటిని సూత్తె
కడుపే సెరువౌతాది !

తోటవ్రూసంటే సికాకూ,
యెంకి.........

నూతికాడే సోకు
యేతాముదే సోకు ;
పోయి 'పాడో' యంటె
'వో' యంట పలికేవి !

తోటవ్రూసంటే సికాకూ,
యెంకి.........

బలము సీదాపోయి
బడుగునై పోనాను ;
కుష్టా రామా యంట
కూకోవలి సొచ్చింది !

తోట వ్రూసంటే సికాకూ,
యెంకి.........

యెంకితో బద్రాద్రి ✓

ఆడ నీ సుక్కాని యీడ నే గెడయేసి
పడవెక్కి బద్రాద్రి పోదామా!
బద్రాద్రి రాముణ్ణి సూదామా!

గోదారి గంగలో గొంగుగొంగూగట్టి
కనువు తీరా బుటక లేదామా!
సరిగెంగ తానాలు సేదామా!

కొత్తమడతలు కట్టుకోని పెజలోకెల్లి
'రామన్న రాముడో' యందామా!
రామకతలే పోయి యిందామా!

సంబరము కెదురుంగ జంటగా నిలుసుండి
సామివోరికి దణ్ణమెడదామా!
సాపసుట్టుగ నేల బడదామా!

ఈడ నీ సుక్కాని ఆడ నే గెడయేసి
పడవెక్కి మనపల్లె కెడదామా!
బద్రాద్రి రాముణ్ణి యిడదామా!

యెఱ్ఱి సరదాలు ✓

యెంకీ వస్తాదాని
యెదురు తెన్నులు కాసి,
దిగులుట్టి, తలదించి,
తిరిగి సూసేతలికి——
యెంకిరావాలి! నాయెదర నిలవాలి!
కులుకుతా నన్నేటూ పలకరించాలి!

పిల్లపొరుగూరెల్లి
మల్లి రాలేదాని,
వొల్లంత పులకెత్తి
వొక్కణ్ణి పొడుకుంటె——
ఘల్లుమంటూ యెంకి కాలుపెట్టాలి!
'యెల్లివొచ్చా' నంట యెంకి నవ్వాలి!

యెంకి కోపా లొచ్చి
యేదేశమో పోయి,
కల్లో నా కాపడితె
కళ్లు తెరిసే తలికి——
తళుకుమని యెంకి నాదరికి రావాలి!
'నిదర కా బో'సంటు నింద లాడాలి!

యెంకి సూపు

పదిమందిలో, ‘ యెంకి
పాట ’ నే పాడంగ
గోడసాటున యెంకి గుటక లేసే యేళ,
సూడాలి నాయెంకి సూపు లాయేళ !
సూడాలి నాయెంకి సోద్దె మాయేళ !

‘ నా పాటె పా’ టంట
‘ నా మాటె మా’టంట
నలుగు రమ్మలు సేరి నను మెచ్చుతావుంటె,
సూడాలి నాయెంకి సూపు లాయేళ !
సూడాలి నాయెంకి సోద్దె మాయేళ !

పొరుగమ్మతో నేను
వోరస లాడే యేళ,
పొలమెల్లి నే పొద్దుపోయి వచ్చేయేళ,
సూడాలి నాయెంకి సూపు లాయేళ !
సూడాలి నాయెంకి సోద్దె మాయేళ !

యెజ్జి నాయెంకి

'యెనక జల్మములోన
యెవరమో' నంటి !

సిగ్గొచ్చి నవ్వింది
సిలక—నా యెంకి!

'ముందు మనకే జల్మ
ముందో తె' యంటి !

తెల్ల తెలబోయింది
పిల్ల—నా యెంకి !

'యెన్నాళ్లో మనకోలె
యీ సుకము' లంటి !

కంట నీ రెట్టింది
జంట—నా యెంకి !

యెంకి పయనం

దుకుంటె నా కేటొ బ్రమ పుట్టినాదీ !
డుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

ఎడ తెగని జలమంట !
నడమ నో పడవంట !
పడవెక్కి నా యెంకి పయన మయ్యిందంట !

దుకుంటె నా కేటొ బ్రమ పుట్టినాదీ !
డుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

యెంకేటొ బ్రమపుట్టి
యెనక తిరిగిందంట !
సందెగాలికి పడవ సాగిపోయిందంట !

దుకుంటె నా కేటొ బ్రమ పుట్టినాదీ !
డుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

సీటిగాలికి యెంకి
పై టెగురుతాదంట !
పడిపోయిన శ్లేటొ పడ వెల్లినాదంట !

పదుకుంటె నా కేటొ బ్రమ పుట్టినాదీ !
డుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

పిల్లసిగలో పూలు
కళ్లిప్పినాయంట !
మిడిసిపాటున దోనె మీరిపోయిందంట !

పడుకుంటె నాకేటో బ్రమ పుట్టినాదీ !
కడుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

మొడసాటు పూసోటి
మినుకుమంటాదంట !
పంతాన గంతేసి పడవ పోయిందంట !

పడుకుంటె నాకేటో బ్రమ పుట్టినాదీ !
కడుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

అంసల్లె, బొమ్మల్లె,
అందాల బరిణల్లె,
సుక్కల్లె, నా యెంకి సురిగిపోయిందంట !

పడుకుంటె నాకేటో బ్రమ పుట్టినాదీ !
కడుపులో సెయ్యేసి కలిపేసినాదీ !

కనుబొమ్మ

నన్ను తలుసుకు యెంకి కన్నుమూయాలి !
కనుబొమ్మ సూడాలి !
కరిగి పోవాలి !

నన్ను కలలో సూసి నవ్వుకోవాలి !
కనుబొమ్మ సూడాలి !
కరువు దీరాలి !

నిదరలో సిగపూలు సదురుకోవాలి !
కనుబొమ్మ సూడాలి !
కమ్మగుండాలి !

పిలుపేదో యినగానె తెలివిరావాలి !
కనుబొమ్మ సూడాలి !
కతలు తెలియాలి !

సాలు! సాలు!

మనిసే సాలు! మనిసి మాటే సాలు!
మనిసి వోసనె సాలు! మనసే సాలు!

ఏత్తాము కెదురుంగ యెంకుంటే సాలు!
వొంటరిగ సిటికేసి కుంటకలిపేను!!
మనిసే సాలు!......

యెంకి సందల గలగ లినబడితే సాలు!
కళ్లు మూసుక నీరు మళ్లకెత్తేను!!
మనిసే సాలు!......

యెంకి గా లోకపాలి యిసిరినాసాలు!
తోటంత రాజల్లె తొవ్విపోసేను!!
మనిసే సాలు!......

అందాల నాయెంకి వుందంటె సాలు!
నిబ్బరముగా రేత్రి నిదరపొయ్యేను!!!
మనిసే సాలు!......

ఆ కాలపు నాయెంకి ✓

దూరాన నారాజు కే రాయిడౌనో !
ఈ రోజు నారాత లే రాలపాలో !

సీమ సిటుకనగానె
సెదిరిపోతది మనసు—
కాకమ్మసైతైన కబురంప డారాజు
దూరాన నారాజు కే రాయిడౌనో !.....

కళ్ళ కేటో మబ్బు
గమ్మినట్టుంటాది—
నిదరల్లె నావొల్లు నీరసిస్తున్నాది
దూరాన నారాజు కే రాయిడౌనో !......

ఆవు 'లంబా' యంట
అడిలిపోతుండాయి—
గుండెల్లొ వుండుండి గుబులు బిగులాతాది
దూరాన నారాజు కే రాయిడౌనో !......

తలిసెమ్మ వొరిగింది,
తొలిపూస పెరిగింది—
మనసులో నా బొమ్మ మసకమసకేసింది
దూరాన నారాజు కే రాయిడౌనో !......

ఉత్తమా యిల్లాలు

ఉత్తమా యిల్లాలి నోయీ!
నన్నుసురుపెడితే దోస మోయీ!

నిదరలో నిను సూసి సెదిరెనేమో మనసు!
పొరుగు వోరంత నా సరస కురికారంట!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

'ఏలనే నవ్వ'ంట! 'ఏడువేలే' యంట!
పదిమంది - ఆయింత పగల బడి నారంట!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

గాలెంట వోయమ్మ! దూళెంట వోయమ్మ!
యిరుగు పొరుగో రంత యిరగ బడి నారంట!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

యీపూది వొకతెట్టె! యీపిం కొకతె తట్టె!
నీలు సిలికే దొకతె! నిలిసి సూసే దొకతె!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

పాటునుంజే యెంకి సబబు రాజేశావ?
పదిమంది నోళ్లల్లో పడుమంట రాశాడ?
ఉత్తమా యిల్లాలి నోయీ!......

పిల్లోడు

యెంకితో తీర్తాని కెల్లాలి,
సంకలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె !
యెంకితో తీర్తాని కెల్లాలి !

నెత్తి మూటల నెత్తుకోవాలి !
కొత్త మడతలు దీసి కట్టాలి !
అడివిదారులయెంట నడవాలి !
బరువు మారుసుకొంట పకు-న్నవ్వాలి !
యెంకితో తీర్తాని కెల్లాలి !
సంకలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె !
యెంకితో తీర్తాని కెల్లాలి !

శాతనాటీ ఫ్రాసు తలవాలి !
దారిపొడుగున కీసు లాడాలి !
'తప్పు నీదే' యంట దెప్పాలి !
దైభ మున్నాడాని ధడిపించుకోవాలి !
యెంకితో తీర్తాని కెల్లాలి !
సంకలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె !
యెంకితో తీర్తాని కెల్లాలి !

కత కాడ కూసింత నిలవాలి !
కతగాడు మావ్రూసె జెప్పాలి !
నను జూసి పిల్లోడు నవ్వాలి !

మా లోన మానే టా ముతులిసుచుకోవాలి !
యెంకితో తీర్తాని కెల్లాలి !
సంకలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె !
యెంకితో తీర్తాని కెల్లాలి !

కోనేటిలో తానా మాడాలి !
గుడి సుట్టు ముమ్మారు తిరగాలి !
కోపాలు తాపాలు మానాలి !

యిద్దరము పిల్లోణ్ణి యీశుడికి సూపాలి !
యెంకితో తీర్తాని కెల్లాలి !
సంకలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె !
యెంకితో తీర్తాని కెల్లాలి !

ముందు పుటక

నాపక్కా తిరిగి మాటాడవా ? యెంకి !
యీ సిక్కు నీవిప్పగలవా ?

యీ జంట విడిపోయి
యేవాడనో తేలి,
యెంకిపా టినగా నె
యెదర నిలిసే దెవరో ?
నాసూపు
సెదరగొట్టే దెవరో ?
నాతోవ
సదును సేసే దెవరో ?

నాపక్కా తిరిగి మాటాడవా ? యెంకి !
యీ సిక్కు నీవిప్పగలవా ?

మనసేతితో నాటి
మన సొంతమని పెంచి
మనకోట యీతోట
మరుపు రాకుంటాద ?
నాగుండె
మరిగిపోకుంటాదా ?

నాపక్కా తిరిగి మాటాడవా ? యెంకి !
యీ సిక్కు నీవిప్పగలవా ?

వొఋఃకుంటనే నీతో
వొదుగుతాదని నమ్మి
వలిసున్న నాకాసి
కన్నెత్తి సూసేవ ?
నీ వొన్నె
సిన్నెలు సూపేవ ?
ఝుంతింత
అన్నెయ ముంటాదా ?
నాపక్క తిరిగి మాటాడవా ? యెంకి !
యీ సిక్కు నీవిప్పగలవా ?

*

పంట సేలకే పయనం

యీయేపు నోయావు ఆయేపు నోయావు
జోడావులకు నడుమ నా యెంకి,

యీడు
జోడుగా నిలుసుంటె నా యెంకి,
ఆట
లాడతా కలిసుంటె నా యెంకి,
నన్నె
సూడుమన్నట్టుండు నా యెంకి!

ఈయేపు నోయేరు ఆయేపు నోయేరు
యేళ్ల రెంటికి నడుమ నా యెంకి

తలను
పాలకడవెత్తుకొని నా యెంకి,
సేత
పూలు పుణుకుకొంట నా యెంకి,
పూల
బూరవోయిస్తానె నా యెంకి,
నన్నె
పోలుండమంటాది నా యెంకి!

యీకాడ నోకొండ ఆకాడ నోకొండ
కొండకోనల నడుమ నాయెంకి,

పాల

కుండ దించుకోని నాయెంకి,

గుడికి

దండ మెడతావుంటె నాయెంకి,

సూడ

రెండే కళ్ళనిపించు నాయెంకి!

ఈసాయ నోసేను ఆసాయ నోసేను
సేలరెంటికి నడుమ నాయెంకి,

పాలు

పూలు నా కందిచ్చి నాయెంకి,

'సొమ్ము

లేల మన' కంటాది నాయెంకి,

గుండె

జాలి పుట్టిస్తాది నాయెంకి!

సాటేలా ?

సాటేలా ? నీకు మాటేలా ? సిన్నతనమేలా? సిగ్గేలా?

ఆ సీమ యీ సీమ
అందరందాలు
తిన్నంగ నినుసూసె
దిద్దుకుంటారు !

సాటేలా ? నీకు మాటేలా ?......

ముందు మన పాపణ్ణి
కింద దిగనీరు,
యెంకి కో వంటారు
యెత్తుకుంటారు !

సాటేలా ? నీకు మాటేలా ?......

యెం కొక్క దేవత్తె
యెలిసె నంటారు—
యింటింట పెడతారు
యెంకి నీ పేరు !

సాటేలా ? నీకు మాటేలా ?......

దీపం

ఆరిపేయవె దీపమూ!

యెలుగులో నీమీద – నిలపలేనే మనసు!

ఆరిపేయవె దీపమూ!

జిమ్మ్మ్మమంటా తోట
సీకలై పోవాలి,
సీకట్లొ సూడాలి
నీ కళ్ల తళతళలు!

ఆరిపేయవె దీపమూ!......

తళుకుతో నీరూపు
తెలుసుకోని తెలుసుకోని
సీకట్లొ నాకళ్లు
సిల్లులడ సూడాలి!

ఆరిపేయవె దీపమూ!......

సూపులే ఆపేసి
రూపు పూసే మరిసి
వొక రెరుగ కింకొకరు
వొరిగి నిదరోదాము!

ఆరిపేయవె దీపమూ!......

కనుపాప

అద్దమే లంటాది అందాలు తెలప
ముద్దుమాటల కెంకి దే ముందు నడక !
అద్దమే లంటాది అందాలు తెలప !......

కం౦టెదర నాకాడ కనిపాపలోనీడ
సూసుకొంటా నొసట సుక్కెట్టుకుంటాది !
అద్దమే లంటాది అందాలు తెలప !
ముద్దుమాటల కెంకి దే ముందు నడక !

కనిపాపలో నీడ గని నవ్వుకుంటాది
మొకము సిటెలిస్తాది రకరకము లవుతాది !
అద్దమే లంటాది అందాలు తెలప !
ముద్దుమాటల కెంకి దే ముందు నడక !

కంటెదరి నాకాడ కంట నీ రెడతాది
కనిపాపలో నీడ మన సదరగొడతాది !
అద్దమే లంటాది అందాలు తెలప !
ముద్దుమాటల కెంకి దే ముందు నడక !

*

పడవ ~

ఆపలేనే యెంకి యీ పడవ యిసురు !
పాడలేనే యెంకి పదము లీ రొదల్లో !

పడవ సల్లగ నడిపి
పదము సదు వంటావు !
కన్నుమంటా యేరు
గాలి నెగబోసింది !
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు !......

వోరుగాలే పాట
దారి కడతావుంది !
జేటి కురికే పాట
నోట గొడతావుంది !
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు !......

తల మలుపుకోని పాట
తరిలింది కామోసు !
దేముడల్లే లోనె
తిరుగుతున్నా దేటో !
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు !......

యెన్నెలంటే పాట
కెంత మనుసవుతాదో !
పాట సాగేతలికి
పయనమే మవుతాదో !
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు !......

ముందుగతి

ఎక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!
కొండ నెక్కవే!

పక్కసూపులు మాని
పయి కెల్లిపోదాము!
యెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

ముందు నువ్వుంటేనే
కిందా నిలబడగలను
నీ నీడనే తొక్కు
కోని సులువుగ రాగల
నెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

నాలు గడుగు లేసి
నవ్వుతో పిలు యెంకి!
పిలుపు నవ్వే నాకు
ములుగఱ్ఱ కాగలదు!
యెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

తెల్లన్ని నీపైట
సల్లంగ యిసురోలె!
ఆగాలి నాకాలి కట్టే
బగబగమండు

నెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

పదిమెట్లు పయికెల్లి
పల్లకుండా సూడు—
పగబట్టు పామల్లె
పయికి సర్రున వత్తు

నెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

యెల్లెల్లి పయికెల్లి
యిద్దర్మము కలిసి
మూటా లివతలపెట్టి
మునిగిపోదము పైనే

యెక్కవే! కొండ నెక్కవే!
నా సక్క నెంకీ యెక్కవే!

*

గోవుమాలచ్చిమి

గోవుమాలచ్చిమికి కోటి దణ్ణాలు,
మనిసికైనా లేని మంచి పోకిళ్లు!

యెంకితో కూకుండి
యింత సెపుతుంటే,
తనతోటి మనివల్లె
తల తిప్పుతాదీ!
గోవుమాలచ్చిమికి కోటి దణ్ణాలు......

యెంకి సరసాలాడ
జంకుతావుంటే,
సూసి సూడక కన్ను
మూసి తెరిసేదీ!
గోవుమాలచ్చిమికి కోటి దణ్ణాలు......

కోరి కూకుని' నేన
పోరు పెడుతుంటే,
తల్లిడిపు పిల్లల్లె
తెల్లపోతాదీ!
గోవుమాలచ్చిమికి కోటి దణ్ణాలు......

ముత్యాలపేరు

అద్దములో, నారాజ,
        అంతనీరూపు!
ఇంత ముత్తెములోన
        యిరికె నేలాగు?
ఇన్ని పొంకాలున్న యెంకివే నీవు!
ఇంత నాగుండెలో యిమిడిపోలేదా?

వోసూపె, వోరూపె,
        వోనవ్వోరాజా
యిన్నింట వోపాలె
        యెటు సెదిరినాదో?
మాటలో, మనసులో, మంచిలో-యెంకి!
సొగసు నీ వోసారె అగపడవ నాకూ?

అటుతిరగ విటుమసల
వామరమ మేటో!
ఆణిముత్తెములోన
ఆడిపోతావే?
కునుకల్లె, సినుకల్లె, కూకుండె యెంకీ!
కనబడకె మనసులో గంతు లేయవటే?

ఆనాటి నావోడు

ఆనాటి నావోడు సెందురూడా,
అలిగి రాలేదోయి సెందురూడా

'యెంకి! మన మిద్దరమె
యెవ్వరో' ద్దన్నాడు;
'యీసేలు యీతోట
లింక నీ'వన్నాడు—
మాటాడుతుండంగ సెందురూడా!
మంచిదా పోయేవు సెందురూడా!!

'కలకాల మీదీన మె
నిలుసు మన' కన్నాడు;
'గాలికైనా తాను
కవుగి లీ' నన్నాడు—
ననుసూసి నవ్వేవు సెందురూడా!
నాయమా నాముద్దు సెందురూడా!!

నాకాసి సూశాడు
నీకాసి సూశాడు;
'మద్దె సెంద్రుడె మనకు
పెద్దమని' సన్నాడు—
కన్నీరు నీకేల సెందురూడా!
కనికారమే శాన సెందురూడా!!

సుక్క

సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!
బారెడైనా కొండ పైకి సాగిందేమొ!
  సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!......

తాను నిలిపిన గడువు దాటి పోనేలేదు—
కాలు సేతులు పక్క కంటుకొని పోనాయి!
  సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

సుక్కతోనే కొండ లెక్కొత్తున్నాడు—
మబ్బో, మనిసో, కొండ మలుపు పరకాయించి!
  సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

వొకటొకటిగా మెట్లు వొదిగి దిగిరావాలి—
తోటయెలపల గలగ లేటూ యిన నీవమ్మ!
  సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

నా సొగుసు నన్నైన సూసుకోనీడమ్మ—
ఆవు మెళ్లో మువ్వ లట్టె మోగినవేళ!
  సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

*

వు త్తమాటలు

'వు త్తమాటలు నీవి షో' మ్మందిరా,
యెంకి
'కొ త్త పాటలు పాడుకో'మ్మందిరా

వూరె ల్త నని పలికి
మూరేస మేసుకొని
'సకినాల పా టొచ్చు
సకిన మడు' గన్నాను——

'వు త్తమాటలు నీవి షో'మ్మందిరా,
యెంకి .
'కొ త్త పాటలు పాడుకో'మ్మందిరా

'యీా రోజు నీ రాజు
వూరెల్లి నా' డంటి,
'యేరాపులోరూవు
మారిపోయిం' దంటి——

'వు త్తమాటలు నీవి షో'మ్మందిరా,
యెంకి
'కొ త్త పాటలు పాడుకో'మ్మందిరా

'మొదల మీా రీయేటి
మొగనె కలిశా' రంటి
'మెరుపల్లె పాశెత్తి
మురిపించి నా' డంటి

'వృత్తమాటలు నీవి పో'మ్మందిరా,
యెంకి
'కొత్త పాటలు పాడుకో'మ్మందిరా

'కొద్దిలో వోరషాల
కొడుకు నెత్తే' వంటి
'యీా నిజము తేలేకె
యీానాము లి' మ్మంటి

వృత్తమాటలు నీవి పో'మ్మందిరా,
యెంకి
'కొత్తపాటలు పాడుకో'మ్మందిరా.

*

అంకితము

నా 'రవల వెలుగుల' పాటలో
తల దడుముకొని తబ్బిబ్బులైన
అద్భుత మూర్తికి

వెలుగు నీడలు

కోటి గొంతులు కలిసి
పాట పాడేతీరు
వెలుగునీడల నడుమ
నిలిచి ఆలింతు

ఏటి మిలమిల లోన
తోట నవనవలోన
వెలుగు నీడల పొత్తు
తెలిసి పాలింతు

'ఎంకెవ్వ'రని లోక
మెప్పుడైన కదిపితే
వెలుగు నీడలవైపు
వేలు సూపింతు!

*

సాము

కత్తి మీాదే సాము, కొత్తి మీాదే కూాడు
సత్తువెరిగిన వారె విస్తుపోయేరు!

ఎన్నడూ నా నోటి
సున్నితము పోనీదు—
కటువైన పలుకంటె
కలివెలవుతాది!

కత్తి మీాదే సాము, కొత్తిమీాదే కూాడు
సత్తువెరిగిన వారె విస్తుపోయేరు!

సూపుతో మాటాడి
వూపిరితో తెనిగించు;
కనుబొమ్మతో నవ్వి
మనసు కరిగించు!

కత్తి మీాదే సాము, కొత్తిమీాదే కూాడు
సత్తువెరిగిన వారె విస్తుపోయేరు!

మనయెంకె ఉనని, కాని
సనువులకు పోరాదు—
తొలిగినా కలిగినా
దూర దూరానే!

కత్తి మీాదే సాము, కొత్తిమీాదే కూాడు
సత్తువెరిగిన వారె విస్తుపోయేరు!

తెరచాటు ✓

లేపకే నాయెంకి లేపకే నిదరా!
యీపాటిసుకము నే నింతవరకెరుగనే!
లేపకే నాయెంకి...

కలలోన నాయెంకి
కతలు సెప్తున్నాది—
వులికులికి పడుకొంట
'ఊఁ' కొట్టుతున్నాను! లేపకే...

కతలోని మనిసల్లె
కాసింతలోమారి
కనికట్టు పనులతో
కతనడుపుతున్నాది! లేపకే...

రెక్కలతో పైకెగిరి
సుక్కల్లె దిగుతాది—
కొత్తనవ్వుల కులుకు
కొత్తమెరుపుల తళుకు! లేపకే...

తెలివిరానీయకే
కలకరిగిపోతాది—
ఒక్కనేనే నీకు
పెక్కునీవులు నాకు! లేపకే...

రాగతనం

కొమ్మలో కోకిలా 'కో' యంటదే—
రాగతనమో యేమొ బాగువోగెరుగదే!
కొమ్మలో కోకిలా...

యెంకి దూరా నుండె,
ఏటిదరి నేనుంటి—
'సావాస మింకెవరొ
సందడెవరో' నంటి! కొమ్మలో...

పూలెరుగు నాకోత
నీలెరుగు నామోత—
మనుగడల కెవరితో
మనసు కలిపేదంటి! కొమ్మలో...

ఏటికడుపున దాగి
తోటనిదరోయింది
'ఆలనా' నాసాదకు
'పాలనా'యనుకొంటి! కొమ్మలో...

తరిమి తరిమేశాను
తిరిగి 'కో కో' యంది—
ఆడించె ఆటగా
పాడించె పాటగా! కొమ్మలో...

పూల బాసలు

పూలబాసలు తెలుసు యెంకి కీ
తోట
పూల మనసులు తెలుసు యెంకి కీ !

పూల మొక్కలనీటి
జాలుగని నిలుసుండి
పూలన్ని నీపాటె
ఆలించె నంటాది !　　పూలబాసలు...

పూలంటు కాలంటి
పున్నెముం దంటాది ;
వగలమారీ పడుచు
నగదొాడిగె నంటాది !　　పూల...

తెరలెత్తి పూవడవ
పరుగెత్తుతావుంటె,
దారెంట పూలొాంగి
దణ్ణమిడె నంటాది !　　పూల...

పూలతో వియ్యాలు
పూలల్లొ కయ్యాలు
మానల్లె నన్నుంచి
తానె పూవౌనేమొ !　　పూల...

కలత నిదర ✓

ఈ రేయి నన్నొల్ల నేరవా ?- రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

ఆకాశమేమూలొ
అణిగిపోయిన రేయి
ఏటిసెంసురుడల్లె
సాటుసూపులకులికి——

ఈ రేయి నన్నొల్ల నేరవా ? రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

ఆకాశమోతీరు
అడిలిపోయిన రేయి
మాటలెరుగనిపాప——
ఏటిగిలగిలసూపి——

ఈ రేయి నన్నొల్ల నేరవా ? రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

ఆకాశమావారస
ఆవులించిన రేయి
మిసమిసలతో యేటి
పసలతో ననుసుట్టి—
ఈ రేయి నన్నొల్ల నేరవా ? రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

•

యెలుతురంతా మేసి
యేరు నెమరేసింది
కలవరపు నా బతుకు
కలతనిదరయ్యింది—
ఈ రేయి నన్నొల్ల నేరవా ? రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

ఒక్క తెను నాకేల
ఓపజాలని సుకము !
ఈ రేయి నన్నొల్ల నేరవా ? రాజా !
ఎన్నెలల సొగసంత యేటిపాలేనటర !

*

తబ్బిబ్బు

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
ఝెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

సిరులతో ముత్యాల
సరుల చెల్లాటతో
సిరిసిరీ మువ్వలా
చిందులాగంతులా

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
ఝెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

సికలోన సికకలిపి
మొకము మొకమూ కలిపి,
వెలుగు దేవతకు చ
క్కిలిగింత లెట్టింది!

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
ఝెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

నీలాలో మునిగింది
తేలింది వెలుగుతో—
మబ్బు సెందురుడల్లె
మనిసిలో మనసల్లె!

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

కాసీదేవుని యెదుట
గరవాన నిలిసింది—
తల తడుముకొని తానె
తబ్బిబ్బులైనాడు!

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

*

కాశీరాణి

నామాట తెలపవే నారాజుతోటీ
మామనుసులను కలుపు మాకాశీరాణీ!

నాకళ్ళలో చూచు
ఏకాడొతలపుంచు
తల పచట వల పిచట
తగునటమ్మా తనకు? నామాట...

వనమంత వొంటిగా
దినమంత తిరుగునే
తన నీడ సాక్షైన
సనువు లేదేనాకు! నామాట...

అలిసలిసి యిలుసేరి
అడగనీడే బాధ
మనుసునైనా పాద
మంటనీడేనన్ను! నామాట...

నవనీతమేరాజు
అవలీల పనినీకు
వలపు మాటలకెంత
శిలలైన కరుగునే! నామాట...

మాట కోటలు

ఆట పాటలలోనె మరచినావా, రాజ!
మాటకోటల లోనె మసలు మన్నావా?

వరస దీపాలుంచి
సరసనే నిన్నుంచి
ఆకాంతి నీ కళ్ళ
గని మొక్కుకొను నన్నె ఆట...

నెలవంక పలవలో
నీరూపె గీతురా
తలవంచి సెలయేట
ఆ రూపె సూతురా ఆట...

కలలోన నీవునా
కంటి కవు పడకున్న
మెలకువయ్యేదాక
కలవరించేను నన్ను (గిలగిలాడే నన్ను) ఆట...

కందు తెరుగని మనసు
గాయమై పోయెరా
నీకె చేటని కంట
నీరు రానీనురా ఆట...

సంద్రం

యింతేనటే సంద్ర మెంతోయనుకొంటి
మనకూ సూరీడుకూ మద్దెనుందేనా!

నానీతి నాజాతి
నావారెపోనాడ
మరిగి నామనసు సా
గరమూయెనన్నారు ఇంతే...

నారాజె నాకాసి
వేరు సూపులు సూడ
కడలివలె నాగుండె
కలతబడె నన్నారు ఇంతే...

సత్తెమెరిగినపాప
పొత్తిళ్లలో దాగి
కన్నీరు మున్నీరు
కరిగిస్తి నన్నారు ఇంతే...

అంచుదరి లేదంటె
అమృత ముంటాదంటె
దేము డంతుంటాదో
ఏమొ యనుకొన్నాను ఇంతే...

కుచ్చితాలు

ఎంకి పులకల కలల
కెడమాయగోరి
అడుగడుగు నిలిచేను
ఆలసించేను

*　　*　　*

పెదవి సివురాకులను
కదిలింపగోరి
అడిగిందె అడిగేను
ఆలకించేను

*　　*　　*

ఎంకి కళ్లను జారు
జంకు కనగోరి
పయనాలు నటియించి
బయలుదేరేను

*

కో, కో కో

కొండతిరిగీ
కోనతిరిగీ
చీరచెరుగున
కూరిచితిరా
గరికపూలా కంఠమాలా!

*　　*　　*

ఆవునడిగీ
అడివినడిచీ
పూలగిన్నెల
పొందుపరచితి
గుమ్మపాలు కొమ్మతేనె!

*　　*　　*

చాయవెన్నెలా
లోయబయలా
పచ్చికమెత్తల
పానుపుపైన
'కోకో'యందు 'కో'యనరా

*

యెంకి రాణి

పూలబూరను వేడి
గాలితో నింపి
తేనెగొంతునవింటి
తీనైనపాట

*   *   *

గాలిలో యెగరేసి
నీలచుక్కలను
రమ్మంటి చేతిలో
రాలె రతనాలు

*   *   *

పూలతో యెంకినే
పూజింపబోతి
యెంకి నిలువున మెరిసె
యెవ్వరో రాణి

*

నేను - తాను

తనువంత నారాజు తపసెయని – నేను
మనసులో యెంకితో మంతనము – తాను

బతుకంత నారాజు పాటెయని – నేను
పాటలోయెంకితో పల్లదము – తాను

నిదరంత నారాజు నీడెయని – నేను
కలలోనియెంకితో కిలకిలలు – తాను

జగమంత నారాజు సొగసెయని – నేను
అద్దమున యెంకితో విద్దెములు – తాను

*

కలపోత

ఏ తపసు నే జేయవలెనో
యెంకితో
ఎటుల నేనేక మవగలనో

శిశువులో మా జంట
చిన్నె లున్నాయంట
బాలలే మనకన్న
మేలులే యంటాది! ఏ తపసు......

తనరూపె నా మేన
తళుకు మన్నాదంట
నిలప జాలని సిరులు
నీకె తగునంటాది ఏ తపసు......

నా కంట కననీదు
నా కంత మననీదు
తనులేని కలయేని
కని నే మనగరాదు ఏ తపసు......

తలపోసి మా కళలు
కలబోయ వలెనంట
గారీశులకె బాగ
గరవ భంగముకాగ ఏ తపసు......

నాగరీకాలు

నా పేరె నా రాజు జపమన్న అపవాదు—
యీపుటక దేకాదు యెప్పటికిపోదు॥ నా పేరె...

వరస వారెవ్వరైన
తరిచి తరిచడిగినా,
తప్పించు నాపేరు—
తలపడే, తెలపడే నా పేరె......

ఏకాంతమున నైన
'యెంకి' యని పిలువడే:
చెప్పన్ని పేర్లెట్టు
చెప్పుకుంటే రట్టు నా పేరె......

పక్షి పేరొకమారు
పండు పేరొకమారు
రాలేన ఒకతీరు
పూలేన పలుమారు నా పేరె......

ఏ నాటి వరములో
యీ నాగరీకాలు
పాటలో తన పరువె
బతుకులో బరువటే? నా పేరె......

అడ్డగింపు

యిప్పు డెటులుంటినో చెప్పుకోవోయీ !
" చిన్నె వన్నెలరామ– " చెప్పనీవేమే ?

...   .

యీ గొంతు పలికేది యెవరి పదమోయీ ?
" వొంక వొరపులులేని "—జంకు నీకేలే ?

...   .

వనమంతలో చక్కదనమెవరిదోయీ ?
"పొంకాల పోకిళ్ల–" పోకె నువుగాదే !

*

పూల యుద్ధం

నా యాస రగిలింప
సాయముగ యెంకి
పూల దన చెక్కిళ్లు
మేలుకొలిపేను...

* * *

బాధ నా యెదనింప
సాధనగ యెంకి
పెదవిజిగజిగ పూల
పదును పరిచేను...

* * *

విసిగించి నన్నొంప
వీలుగా యెంకి
పూలలో రాచకా
ర్యాలు సలిపేను...

* * *

కోపాల నాకోట
కూలుపగ యెంకి
పూల రంగములోన
కాలు దువ్వేను...

పౌరుషము

ఏ వూరొ నే బోవ ఎంకె దొరయింట—
నా వేసమున యెంకి నటియించు నంట!

చెట్టు లత నాలాగు
చిత్తగించుట సాగు—
ఒకతీగె తలవాగ
ఒకతె సిగ దిగలాగ! ఏ వూరొ......

ఆవులను నావలెను
అదిలించుకోవలెను—
గలగలలు విలుబొమలు
తెలిసి కలబడఆలు! ఏ వూరొ......

పసిబాలు ననుబోలి
కసరు విసరులనేలు—
పాలగని క్రోపాల
బాల పకపకలాడ! ఏ వూరొ......

యీ వింత యీ లోన
ఆవంత నే గన్న
నేరమంతా నాదె
పౌరుషము నా మీదె! ఏ వూరొ......

వనదేవి

మనకేల యెడబాటు
లనుచు నా యెంకి
వనదేవి కనబోయి
వరమండె రేయి

... ...

విడిచింది నన్నింట
నడిచింది అడివంత,
అడుగడుగు కనులెత్తి
ఆకసపు తలమొత్తి... మనకేల......

... ...

తొలినాటి మా కతలు
తలపోతలో యేమొ,
పళ్ళేరములో పళ్ళు
తుళ్ళింత వడెనంట మనకేల......

అచటచట మా నటన
ఆనాలు కాబోలు
కంఠహారపు వేయి
కళ్లు సుడివడెనంట మనకేల......

... ...

ఆ లోయ లా యేరు
లా లోకమే వేరు
సిగనగను మిన్నంత
దిగి దిగులువడెనంట మనకేల......

... ...

వనదేవితో గుడిని
మని వాయెనే లేదొ—
యింతలో యింటిలో
యెటుచూసినా యెంకె! మనకేల......

ఏకాంతాలు

'యీా సందె కీయంద మెవ్వారిడి రోయీా ?'
'ఆకాశమున విల్లు, అంకాన యెంకి !'

... ...

'రేయి ముచ్చటల చెలరేగి రెవరోయీా ?'
'నెలవంక దరిచుక్క, చిలిపి నా పక్క !'

... ...

'పగలు రే లెడబా టెరుగ రెవ్వారోయీా ?'
'శంకరుడు సతియచట, యింకెవ్వరిచట !'

*

సరాగాలు

పూవునేనైతే ?
నే
నీవలపునౌదు !
పూనిన్ను జగమంత
ధ్యానింపజేతు !!

... ...

నేను కోయిలనైతే ?
నీ రాగమౌదు !
దిశలహోనిన్ను
కీర్తింపగాజేతు !!

... ...

రాయి నేనైతే ?
నీ
ప్రాణమ్మునౌదు !
ముజ్జగము రానిన్ను
మొక్కగాజేతు !!

... ...

నీవు నేనైతే ?
నిను నీలోనె కందు !
నేను నేనుగనుంటె ?
నీలోనె యుందు !!

కల కలిమి

కలపూలసరు లచట
కలవేమొ యంచు
కల తెలివిగని తోట
గాలించు యెంకీ॥

... ...

కలజాడ లీ మేన
నిలచెనో యంచు
అద్దాన యేమేమొ
దిద్దుకొను యెంకి

... ...

కలలోని కతలన్ని
కనబడునొ యంచు
కలమిణుగురుల గన్ను
నులుకు నా యెంకీ

... ...

కనిపెట్టి నే సరిగ
కల చెప్పుకొనగ
కలకలిమె సత్తెమని
కులుకు నా యెంకి

*

రాకపోకలు

ఏ లోకమోపోక ఎటకో నా రాక
యితరు లెవ్వరికెరుక యెంకికేగాక !

చేలపాటున నేను
చెట్లచాటున తాను
పాట జగమును రేపు
పాటు యుగమును బాపు
ఏ లోకమో......

మోటనడుపుట నేను
తోటతడుపుట తాను
మనిసినే యని వగతు
మాకునై పోవలతు
ఏ లోకమో......

చేనులో నేనిదర
తాను వెలుగుచు యెదర
స్వప్నలోకముదించు
స్వర్గమును స్వారించు॥
ఏ లోకమో......

*

నటీనటులు

'ఎంకి' నా పే రితని
కేమిలేదట వీని
నెవరెరుగ రంటా !'
'నామకానామకుల నటనె నే డంతా'

'యుగయుగము ఒకరొకరి
తగిలినామట, చేయి
మిగిలినామంటా !'
'పగలు రేయటు సంతపట్టుపడకుండ'

'వాలి, కౌగిలి సుకము –
నేలినామట చూపు
కలిపినామంటా !'
'ఆకసముభూమియటు లంటుకోకుండ'

'ఒక్కౖ పై సరసాల,
చొక్కినామట మింటి
కెక్కినామంటా !'
'బింబ ప్రతిబింబమటు వీడివిడకుండ !'

'ఇంత యెంకితొనటన
యెవ్వరోనట యీత
డెవ్వరోనట, యెంకి
రవ్వపాలంటా !'
'ప్రకృతి సుందరిజంట పరున కెటులంట !'

ఎంకి కళ

ఇంక నను పిలిచేర ? యింత తలిచేర ?
యెంకి కేగాక నాకిట పూరా - పేరా ?

నెమిలె ననుగని యురుగు
నేలచూపుల దిరుగు
యెంకిదరి శ్రీనించు
యెన్నో లయల నటించు ఇంక......

నాగోవె నన్ను నా
నాగతుల నలయించు
యెంకి కడ యిల్లాలు
యెంకి చెయ్యానాలు ఇంక......

నే నాటు పూలంటె
నేనంటితే అంటు—
యెంకితో సరాగాలు
ఏక సనుమానాలు ఇంక......

ఏది నే పాడినా
ఎంకి పాటెయనేరు
ఏ పదములోనైన
ఎంకి కళనె కనేరు ఇంక......

ఎంకి కల

నిన్న నా కలలోన విన్నావుకాదా
వున్నదున్నటు తెలుపు ఒట్టు నామీద!

బంగారు రెక్కల
పక్షిమనుషులు నన్ను
పైనుంచికని దిగుచు
ప్రశ్న చేసిరి నిన్ను   నిన్న......

వెలుగు చిలికెడు నోట
వింతగొలిపెడు మాట
పాడియాడిన మురువు
పదపదము చిత్తరువు   నిన్న......

పళ్ళ కొండలగుళ్ళ
నెగిరి పైగని యనిరి—
'ఎంకీదెదో ఎదోలోక
మెపుడు ఎమొ ఎమోగాక'   నిన్న......

కల నాదేకద యన్న
గర్వాన విననపుడు
కల దూరమెగుర రె
క్కల నీవు నీవిపుడు   నిన్న......

పూల సేవ

పోనులే నేనింక పూల చాయలకు
పూల సేవయె ప్రోవలిడె మాకు మాకు

పోనులే....

గోపూజ పూలు నే
కోయగా తడవాయె—
పువుపువు నడుమ నేనె
కవులకెర నవుదునట!

పోను......

తనుదలచి పూలె నా
తలనుంచ తప్పాయె—
తనకంటె పూలె నా
తలనేలు శ్రీలంట!

పోను......

యీ నేని పూతావె
యెడము మా కిడనాయె—
తావి తెర వనలక్ష్మి
దాచుకొన్నానంట!

పోను......

మనుసు తెలియని వేళ
మంచియే చెడుగాయె!
యీ పూసరులసిరులు
యెంకి కవసరమటే?

పోను......

నీటి చిత్రాలు

కొంటెపటముల మీల గొనిరాసె నేడు
కోనేట కిరణాలకుంచె రేరేడు॥

పరువమగు జతమీలు
పరుగులిడు రతనాలు
ఎదురు సన్నాహాలు
బెదురు బెదురు సుఖాలు   కొంటె......

సరికిసరి బేరాలు
అరకంట సరసాలు
అలలగని బింబాలు
పలటీలు, పాశాలు   కొంటె......

నిలువబో కలువ సం
కెలల దగిలిన కాళ్ళు
వలయాల పయనాలు
కళలువెలసినమీలు   కొంటె......

ఎంకి కిడి బహుమతులు
యీ నీటి చిత్రాలు——
అలిసి మునిగెడు మీలు
ఆకాశమున దేలు!   కొంటె......

బొమ్మవైఖరి కులికి
కొమ్మమాటిడి కంటి!   కొంటె......

అణకువ

ఎంతెంత దూరాన
ఎందరిలో నేనున్న—
సూటిగా నావెనుక చూసె నా యెంకి
చురికి నే తనవైపు తిరుగవలసినదే!

*　　　*　　　*

ఏటవల నేబోయి
యిల్లుచేరని రేయి—
ఏటదీపము పళ్ళ నిడినదా యెంకి
వెలుగులో నేనచట మొలవ వలసినదే!

*　　　*　　　*

కథనడుమ మా జోడు
నిదుర దోగిననాడు—
కథకోస తళుకుగోరి కల గనెన యెంకి
కలను నే జోరి కథలు తెలుపవలసినదే!

*

ముసిముసులు.

ఎంకి జలకపు పలుకు లెచట నిడుకొందు ?
ఎంతదాచిన చెణుకు లెగురు నిందందు !

మడుగున జలకమాడ
మానీడ లలలపై
గోరంత మా నటన
కొండంత జేసెనట !　　　ఎంకి జలకపు...

నీలపై మా రహ
స్యాలగొని తీరతీ
రాల పరుగిడి, మమ్మె
గాలె యెగతాళియట !　　　ఎంకి జలకపు...

మెరుపు మేఘులమించు
సరసులను మముగాంచి
ఆకసమెవ్వులికి మడు
గడుగున పడినదంట !　　　ఎంకి జలకపు...

రతనాల వేదికను
రవల చాందిని కింద
ముత్తెపు తలంబ్రాలు
ముసిముసుల పెళ్ళంట !　　　ఎంకి జలకపు...

దీప సుందరి

దీపసుందరి తోటి సాపత్యమా నాకు
దీప సుకుమారి దరిదాపు చనగలనా ?

రంగుకోక ధరించి
రాజురాక తపించు
నీడలను తెలివి విడ
నాడి కననుంకించు !   దీపసుందరి...

రెప్పవాల్పక మింట
లెక్కించు చుక్కలను
అలికిడికి వులికిపడు
నలుదెసల విరగబడు !   దీపసుందరి...

నిలువంత చెవిజేసి
పిలుపువిన నోరగిలు
కటి బిగించును శిరసు
కానిలెమ్మని విసురు !   దీపసుందరి...

కెవ్వుమని కిందబడు
నవ్వు నాలుక సాచు—
'రాజా' యనుచు నెగిరి
'రారా' యనుచు కునుకు !   దీపసుందరి...

వేదన సుఖానమను
వెలుగుచు శుభాన చను !   దీపసుందరి...

జాలి

రాలు రేలును పూలై జాలి నోలికెదురా?
వేలుపే నీకంటె చాల సులభుడురా!

నా యలికిడికి నేనై
రేయి కొండలనడల
శిఖర శిఖరమ్ము నీ
ముఖమె చూపునురా! రాలు రేలును...

ఒక్కననె మళ్లగని
చుక్కల మొయిళ్ళగొని
నీ కళ్ళై నీ నిలువై
నింగి రాయునురా! రాలు రేలును...

పూలతలై నా వేతల
పోలిచి మెలికెలారి
వాళ్లు ఝల్లన నిన్నె
కళ్ళ గట్టునురా! రాలు రేలును...

ఏమియుడుగకె గుడిని
సామికడ నే నిలిచి
హారతీయగ వెలిగె
మూర్తి నీదేరా!! రాలు రేలును...

పుసురుల పసలు చెల్లి
ఒంటినై యుంటగని! రాలు రేలును...

మరపు

ఏటికోయి మనచెలిమి – నీట చిత్తరువుల కలిమి ?
కలయొ తెలుపు మనమనసుల కలయికల నిజానిజాల !

అలక నలసి నేను కునుక
తెలివిని నను నీవు చెనక—
కనకె నీ సరాగసరణి
కల రెక్కల పరతుదివిని ! ఏటికోయి...

కనులుకునుక బొమలుకులుకు
నని నను తనివారక నెదు—
యెరుగవింత కలలోనా
మరుగుమరులు తిరుగు తెరలు ! ఏటికోయి...

నీ యెద వ్రాయల లీయెడ
పోయెద కల పలుపోకల—
కలలో కలగందు నొకట
తెలివి నిదుర లచట నచట ! ఏటికోయి...

యీ నందనమును నిను నను
ఆనంద సుఖమున మరతు !
కలలో నను చూతు వేమొ
కత్తికెరను జేతువేమొ ! ఏటికోయి...

జయభేరి

కళలీను వనమె వెల - తెలతేల నోయీ ?
వనలక్ష్మి కనగాచు - కోను దినములేమో !

* * *

వుండుండి పూలటుల - వులికె నేమోయీ ?
కడుపులో పాప చ - క్కిలిగింతలేమో !

* * *

చిలుక పావురము లటు - చిందులేలోయీ ?
ఆప్తమిత్రుని రాక కాత్రమో యేమో !

* * *

వురుములు మెరుపులాయె - దరికి రావోయీ !
జయభేరితో వెలుగె దయసేయునేమో !

*

శివ శివా

తనివితీరలేదే ఆ తరుణ మాగిపోదే!
కార్తికదీపాల గంగకలలె కందునే పదేపదే!

తలకిందుతపసున కాశి
నిలిచె గంగనను నీ పగ!
శంకరుడే యెరుగడింత
సావాసమ్మును నీ వగ! తనివి......

నీలను మన వేలువేలు
కీలింపగ వెదకు సుకము!
నను తాకిన అలయె నిన్ను
పెనఁగొన నీ పులక తళుకు! తనివి......

నీ కరముల వెలుగు గంగ
నా శిరమునె అభిషేకము!
'శివశివా' యనంగ ప్రజలు
సిగ్గున మునిగెదు నీ భ్రమ! తనివి......

ఉదయమె నా దోయిలి నీ
వుదక ధారలుంచు రక్తి
బిందు బిందు కోటి
సూర్యబింబము లాలికించు శక్తి! తనివి......

బరిణె

కలవారిగని అలంకారాలు గొనుట
పులి బోలదలచి వాతలనింపుకొనుటె!

ఘనులు తమ సకియలను
మణులతో కై సేయ
ఆకులలములె యెంకి
కాయె నాయిడుసరులు! కలవారి......

ఆకుల కులపుసరులె
వేకనులలో కదిలె
మెప్పునమెరిసె కనులు
నిప్పులగురిసె మణులు! కలవారి......

పనితనమనగ సఖులు
పసలేదనగ ఘనులు
పలువాయి సమరాల
నలిగె నాకుల సరులె! కలవారి......

వెలవోని మా సరులు
నిలువనీడనొసంగి
స్వాంతమటు దాచెనొక
వలపు పలుకుల బరిణె! కలవారి......

ననుగూడ నటె దాచు
మని పొగిలె నా యెంకి! కలవారి......

యెంకితనము

ఆ చిత్రముకు మెరుగు నీ చక్కదనమే !
యీ చిత్తముకు వెలుగు నీ యెంకితనమే !

కొమ్మనాక చేయాని
గోవునాక చేయాని
వేళ్లు కదిలితివా, నె
మళ్ళజత దిగియాడ ! ఆ చిత్ర......

చిలుక, పావురము, నీ
చే వ్రాల చెంపగొని—
అంత ననుగని, వింత,
వంత, మీా మువ్వురెగుర ! ఆ చిత్ర......

కోడె, పసిలేడి, నడి
కోన నిను పసిగట్టి
'నేను, నే'నని యురికి
నినుతాకి కనుమూయ ! ఆ చిత్ర......

యేట కనుచాటౌసగ
తోట నీడల తెరలు—
నాటి వెన్నెలనావ
నా, నీ, – మరువ నీవ ! ఆ చిత్ర......

చిలుక పలుకు

ఎకసకె మెవరికి తెలుసు ?
ఎంకిచిలుక మనుసు గడుసు ! ఎకసకె......

'పేరంటముపిలిచి తోట
చూరవిడుతె' యని నేనన—
చిలుకను పురికొలిపి నన్ను
'బలిరాజా'యనిపించిన ఎకసకె......

గాయపడిన లేగకు నే
సాయమిడకె సాగిపోవ—
చిలుకను వుసికొలిపి నన్ను
'శిబిరాజా'యనిపించిన ఎకసకె......

కలలో తన సెలవులేకె
కానలబడి పోతి నేమొ—
మెలకువగని చిలుక బిలిచి
'నలరాజా' యనిపించిన ఎకసకె......

పూలను గద్దియ నమరిచి
పూలకిరీటము కూరిచి
'రాజా'యన తానెకోరు
'రాణీ' తన మనుకొంటిని ! ఎకసకె......

ఎగతాళియు ఎంతో సొగసు
ఎంకి చిలుక మనుసె మనుసు ! ఎకసకె......

చెర

కరములు సిరులు పరుల కారింపనా ?

ఎంకి

కనులెత్తైనా రాజు గతులెరుగునా ?

'నారాజు కగుశయ్య
రేరాజు చేరె'నని
శయ్య సదురును యెంకి
చంద్రుగని కనులార్చు ! కరములు సిరులు...

పానుపున మాజోటి
పవళింపు భావించు
వెచ్చవెచ్చని పాన్పు
వే విధుల లాలించు ! కరములు సిలురు...

తనను వెన్నెల సోక
తప్పువలె కోపించు
'రాజుపస గనురాజు
రాడ ?' యని తలయూచు ! కరములు సిరులు...

నేరాక తనుతరలు
నారాక గని మరలు
కళ్ళలో చందురుని
కైదుగొని నిదురించు ! కరములు సిరులు...

దూరాల చేర, పై నిగారాల రాజు కీ
కరములు సిరులు పరుల గారింపనా

ఎంకి

కనులెత్తైనా రాజె గతులెరుగునా ?

రేవెలుగు ✓

ఎవరైన యెపుడైన యేవాడనైన
యింతజాలి గనేర యెంకి చిత్రాలు ?

మొయిలు జోరె చంద్రుడని
భయపుమిష నా యెంకి
పూసెజ్జ నాపజ్జ
పోగుపడ – ఆరటము !   ఎవరైన యెపుడైన...

మబ్బు వెలువడు చంద
మామ గని, తన చీర
చెరగు మాటెడి నన్ను
జేరు సిగ్గరితనము !   ఎవరైన యెపుడైన...

'కళ్ల ములుకులు దించె
కంఠపాశము లేసె
కిరణాలు నువులేని
తరి' యనెడు – ఆకులము !   ఎవరైన యెపుడైన...

'దృష్టి' తొలగగ తనను
తిలకముగ నేగొనిన
నెలవంక నా రాజు
తులయె యను – అతిశయము! ఎవరైన యెపుడైన...

'రేవెలుగు గీవెలుగు
నా వెనుకె యనుమతము !   ఎవరైన యెపుడైన...

ఉయ్యాల

ఎంకి వూగెను కొమ్మ వుయ్యాలా! చంద్ర
వంక వూగెను బొమ్మవుయ్యాలా!

ఏటిపై కొమ్మ నూ
యెల యెంకి అమరించె
నీట బొమ్మవుయాల
నెలవంక వెలయించె ...ఎంకి...

ఎంకి వన్నెలచీర
నెగిరె వెన్నెల వూలు
ఎండుటాకుల గొలుసు
వెండితీగలు చేరె! ...ఎంకి...

సికపూలు, ముంగురులు
చిరుమువల మొలనూలు
ఒకచే సదురుకొనుచు
ఒయ్యారమే వూగె! ...ఎంకి...

తీగల నడుమ నూగె
దీపమై, తిలకమై,
పీఠమై—ఎంకికి—కి
రీటమై. నెలవంక! ...ఎంకి...

మున్నీటి యాజోడె
ఆనాటి కీనాడు! ...ఎంకి...

తపస్సు

" సాగరుని సల్లాపమా అల
చందురుని యుల్లాసమా సిక
తాతలాల విలాసమా
ఆ పగిది బంధించు నీ కనుపాప నెయ్యది తాపసీ ? "

" కలదు నా పాలకుని కంటను
కడలి, కల దీ చందమామయు
అలల తల్పై నాట్యమాడుదు
రచట దంపతు లెవ్వరో ?

ఆట కలరును సాగరుండును
అలల ననుకూలముగ నడుపును,
దంపతులు నింపుదు రతని రత
నంపు కాంతుల కాన్కలన్ !

బాలభక్తులవలె, నిలింపుల
లీల, శంపాలతికయన, గో
పాలు దరహాసాంచలమువలె
నటన సలిపిరి చిటుకలో !

ఆటలాడెడు నా సురూపమె
కోటి గుణితంబయ్యె త్రుటిలో—
పాలకుడు తనుమరచి పరవశులీల
కన్నులు మూయఁగఁ !

సాగరుని సల్లాపమేలా
చందురుని యుల్లాసమేలా
సైకతంపు విలాసమేలా
లోకమిక నేలా ?"

*

సూచిక

పాట మొదలు	పాట పేరు	రాగము	తాళం	పేజి
అద్దములో, రానాజ	ముత్యాలపేరు	దేవగాంధారి	ఖండ-ఏక	41
అద్దమేలంటాది	కనుపాప	యమునాకళ్యాణి	ఖండ-ఏక	36
ఆ చిత్రముకు	యెంకితపము	కానడ	ఝంపె	89
ఆటపాటలలోనె	మాటకోటలు	మోహన	ఝంపె	59
ఆడనీ సుక్కాని	యెంకితో బద్రాద్రి	కేదారగౌళ	ఖండ-ఏక	18
ఆనాటి నావోడు	ఆనాటి నావోడు	ముఖారి	ఖండ-ఏక	42
ఆపలేనేయెంకి	పడవ	మాయామాళవ గౌళ	ఖండ-ఏక	37
ఆరిపేయవే	దీపము	యమునాకళ్యాణి	ఖండ-ఏక	35
ఇంకనను పిలిచేర ?	యెంకికళ	కురంజి	ఝంపె	77
ఈరేయి నన్నొల్ల	కలతనిదర	నాదనామక్రియ	ఝంపె	54
ఉత్తమాఇల్లాలినోయీ	ఉత్తమాయిల్లాలు	ముఖారి	ఖండ-ఏక	27
ఎంకిజలకపు	ముసిముసులు	మధ్యమావతి	ఝంపె	82
'ఎంకి' నా పేరితని	నటీనటులు	మధ్యమావతి	ఝంపె	76
ఎంకిపులకల	కుచ్చితాలు	మధ్యమావతి	ఝంపె	61
ఎంకివూగేను	ఉయ్యాల	మోహన	ఝంపె	93
ఎంతెంతదూరాన	అణకువ	సౌరాష్ట్రి	ఝంపె	81
ఎకసకెమెవరికి	చిలుకపలుకు	తోడి	ఝంపె	90
ఎక్కవే! కొండ	ముందుగతి	ఆనందభైరవి	మిశ్రచాపు	38
ఎవరైన ఎప్పుడైన	రేవెలుగు	కాంభోజి	ఝంపె	92
ఏటికోయి మనచెలిమి	మరపు	యమన్	రూపకం	85
ఏ తపసు నేజేయ	కలపోత	నాదనామక్రియ	ఝంపె	65

పాట మొదలు	పాట పేరు	రాగము	తాళం	పేజి
ఏ లోకమోహపోక	రాకపోకలు	ముఖారి	కురుజంపె	75
ఏ ఊరో నేబోవ	పౌరుషము	బిళహరి	కురుజంపె	69
కత్తిమీదసాము	సాము	సావేరి	కురుజంపె	50
కరములు సిరులు	చెర	బిలహరి	కురుజంపె	91
కలపూలసరులు	కలకలిమి	సురటి	కురుజంపె	74
కలవారిగని	భరిణె	పున్నాగవరాళి	కురుజంపె	88
కళలీనువనమె	జయభేరి	కేదారగౌళ	కురుజంపె	86
కొంటెపటములు	నీటిచిత్రాలు	శహన	కురుజంపె	80
కొండతిరిగి	కో, కోకో	యదుకుల కాంభోజి	రూపకం	62
కొమ్మలో కోకిలా	రాగతనం	సింధుభైరవి	త్రిశ్రలఘుజ॥	52
కోటిగొంతులు	వెలుగునీడలు	మధ్యమావతి	కురుజంపె	49
గుండెగొంతుకలోన	ముద్దులనారయెంకి	బిలహరి	ఖండ-ఏక	2
గోవుమాలచ్చిమికి	గోవుమాలచ్చిమి	హిందూస్తానీ తోడి	ఖండ-ఏక	40
జాము రేతిరియేళ	వోనలచ్చిమి	బేహాగ్	ఖండ-ఏక	3
తనివితీరలేదే	శివ శివా	అఠాణా	రూపకం	87
తనువంత నారాజు	నేను - తాను	సింధుభైరవి	కురుజంపె	64
తోటపూసంటే	తోటపూసు	మాయామాళవ గౌళ	ఖండ-ఏక	16
దీపసుందరితోటి	దీపసుందరి	ధన్యాసి	కురుజంపె	83
దూరాననారాజు	ఆకాలపునారయెంకి	సామ	ఖండ-ఏక	26
నన్నిడిసిపెట్టెల్లినాడే	నారయెంకి	నాదనామక్రియ	ఖండ-ఏక	11
నన్నుతలుసుకు	కనుబొమ్మ	మాండు	ఖండ-ఏక	24
నా పక్కతిరిగి	ముందుపుటక	మాయామాళవ గౌళ	చాపు	30

పాట మొదలు	పాట పేరు	రాగము	తాళం	పేజి
నా పేరె నారాజు	నాగరీకాలు	ఆనందభైరవి	కురుజంపె	66
నామాట తెలపవే	కాళీరాణి	మధ్యమావతి	కురుజంపె	58
నాయాసరగిలింప	పూలయుద్ధం	సౌరాష్ట్రి	కురుజంపె	68
నాసిన్ని తమ్ముణ్ణి	మాయదాకితమ్ముడు	ఆనందభైరవి	ఖండ-ఏక	10
నిన్న నాకలలోన	ఎంకికల	సావేరి	మిశ్రచాపు	78
నీతో సెప్పుంటాను	సత్తెకాలపునాయెంకి	మోహన	చతురశ్ర-ఏక	6
నీవెల్లిపోయినావంటే	కటిగ్గుండెలనాయెంకి	నాదనామక్రియ	ఖండ-ఏక	14
పడుకుంటె నాకేటో	యెంకిపయనం	మాయామాళవ గౌళ	ఖండ-ఏక	22
పదిమందిలో యెంకి	యెంకిసూపు	నాదనామక్రియ	ఖండ-ఏక	20
పూలబాసలు తెలుస	పూలబాసలు	నటనారాయణి	కురుజంపె	53
పూలబూరను	యెంకిరాణి	పూరీకళ్యాణి	కురుజంపె	63
పూవు నేనైతె ?	సరాగాలు	సింధుభైరవి	కురుజంపె	73
పోనులే నేనింక	పూలసేవ	భాగేశ్వరి	కురుజంపె	79
మనకేల యెడబాటు	వనదేవి	సారంగ	కురుజంపె	70
మనిసేసాలు	సాలు ! సాలు !	కాఫి	చాపు	25
యాడుంటివే	దూరాన నాయెంకి	కాఫి	చతురశ్ర-ఏక	7
యింతేనటే సంద్రము	సంద్రం	బేహాగు	కురుజంపె	60
యిప్పుడెటులుంటివి	అడ్డగింపు	దేవగాంధారి	కురుజంపె	67
యీయేపునోయావు	పంటసేలకే పయనం	కాఫి	ఖండ-ఏక	32
యీ రేతిరొక్క తెవు	యేటిదరి నాయెంకి	పూరీకళ్యాణి	ఖండ-ఏక	8
యీ సందెకీయంద	ఏకాంతాలు	చక్రవాకము	కురుజంపె	72
యెంకితో తీర్తాని	పిల్లోడు	నాదనామక్రియ	ఖండ-ఏక	28
యెంకి వస్తాదాని	యెత్తిసరదాలు	కేదారగౌళ	ఖండ-ఏక	19
యెంకి వొంటిపిల్ల	నమిలిమింగిననాఎంకి	ముఖారి	ఖండ-ఏక	12
యెంకీ, నాతో టీరాయే	యెంకితో తిరపతి	ఫరజు	చతురశ్ర-ఏక	5

పాట మొదలు	పాట పేరు	రాగము	తాళం	పేజి
యెనక జల్మము	యెఱ్ఱినాయెంకి	మధ్యమావతి	ఖండ-ఏక	21
యెన్నాని సెప్పేది	యెంకిముచ్చట్లు	నాదనామక్రియ	ఖండ-ఏక	4
రవల వెలుఁగుల గంగ	తబ్బిబ్బు	యమునాకళ్యాణి	కురుజంపె	56
రాలు రేలు నవ్వూ లె	జాలి	సింధుభైరవి	కురుజంపె	84
రావోద్దె నా పక్క	రావోద్దె	ఆనందభైరవి	ఖండ-ఏక	9
లేపకే నాయెంకి	తెరచాటు	సావేరి	కురుజంపె	51
వుత్తమాటలునీవి	వుత్తమాటలు	దేవగాంధారి	ఖండ-ఏక	44
సాగరుని సల్లాపమా	తపస్సు	యమునాకళ్యాణి	త్రిపుట	94
సాటేలా ? నీకు	సాటేలా ?	యమునాకళ్యాణి	ఖండ-ఏక	34
సుక్కెక్కడున్నాదో	సుక్క	మోహన	ఖండ-ఏక	48